# కాంగ్రెస్ పార్టీ... పేదల పార్టీ

**- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

సూర్య ధర్మపురి



(వివరాలు 2లో)

కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 30 జనవరి 2024 | 12పేజీలు



# రాజన్న క్షేత్రం.. భక్త జన సంద్రం..

## ■ దర్శనానికి పోటెత్తిన భక్తులు

సూర్య వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం సోమవారం జన సంద్రంగా మారింది. సమ్మక్క సారలమ్మ భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకోవడంతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు పాల్గొన్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు. పరివార దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల వాహనాలతో గుడి చెరువు మైదానం నిండి పోయింది.

## రేవంత్ రెడ్డిని ఒకటంటే నిన్ను పది అంటాం

**- కేటీఆర్ పై ఫైర్ అయిన ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి**

సూర్య రాజన్న సిరిసిల్ల.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒకటంటే తాము పది అంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్టీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డిలు కేటీఆర్ పై ఫైర్ అయ్యారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆది శ్రీనివాస్, కేకే మహేందర్రెడ్డిలు మీడియాతో మాట్లాడారు. ఆదివారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా వారు ఖండించారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు (మిగతా 2లో)



## నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై కమిటీ ఏర్పాటు

**కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

సూర్య జగిత్యాల



నిజాం చక్కెర ఫ్యాక్టరీ పునఃప్రారంభం పై సిఫారసులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించేందుకు అవసరమైన సిఫా ర్సులు చేసేందుకు పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ లో సభ్యుడిగా కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డినీ నియమిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై ఈ నెల 25 న జగిత్యాల జిల్లా కేంద్రంలో పరిశ్రమల శాఖ మంత్రి అధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ ని పునః ప్రారంభిస్తే చక్కర సాగు రైతులకు రవాణా భారం తగ్గి, గిట్టుబాటు అవుతుందని, ఫ్యాక్టరీ ప్రారంబించేలా చర్యలు చేపట్టాలని కోరారు. జీవన్ రెడ్డి సిపారసులను పరిగణలోనికి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలు (మిగతా 2లో)

## త్వరలో మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్ నిర్మాణం

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**

- కేంద్ర నిధులు మంజూరు చేయిస్తాను
- సర్పంచుల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి
- పార్లమెంట్ ఎన్నికల్లో 10 ఎంపీ స్థానాలను గెలుచుకుంటాం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ లో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ నిర్మాణానికి సీఎస్సార్ కింద కేంద్ర నిధులు మంజూరు చేయిస్తానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి (మిగతా 2లో)



# రేవంత్ రెడ్డిని ఒకటంటే నిన్ను పది అంటాం

(మొదటి పేజి తరువాయి)

తమకు 65 మంది ఎమ్మెల్యేల ను గెలిపించి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం కల్పించారని, తాము ప్రజల కోసం పనిచేస్తామని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ఆరున్నర లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని దయబట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పవర్ లూమ్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఉపాధి కల్పించేలా ప్రణాళికలు రూపొంది స్తుందని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ తెలిపా రు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు అం దించే యూనిఫాం క్లాత్ తో పాటు బతుకమ్మ చీరల ఆర్డర్ ను కూడా కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమన్న ఆది శ్రీనివాస్, రేవంత్ రెడ్డిని టచ్ చేసే దమ్ముందా అంటూ కేటీఆర్ ను ప్రశ్నించారు. సిరిసిల్ల నేత కార్మికులకు 400 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా పోయిన కేటీఆర్ ది అసమర్ధత కాదా అని ప్రశ్నించారు. కనీసం మునిసిపల్ కరెంటు బిల్లులు కూడా కట్టలేని దద్దమ్మ కేటీఆర్ అంటూ ఆయన దుయ్యబట్టారు. ప్రజలు కర్ర కాల్చి వాతబెట్టిన ఇంకా బిఆర్ఎస్ నాయకులకు, కేటీఆర్ కు బుద్ధి రాలేదని దుయ్యబ ట్టారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మర్యాదను మరచి మాట్లాడుతున్నాడని అన్నారు. పదవి పోయి మతిభ్రమించి కేటీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేటీఆర్ కి పోలిక ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టం సుఖం తెలిసిన వ్యక్తిని, కేటీఆర్ మాత్రం వాళ్ళ నాన్న కేసీఆర్ పార్టీ అధ్యక్షుడు కావడంతో పదవులు పొందాడని విమర్శించారు. సిరిసిల్లలో అధికార దుర్వినియో గానికి పాల్పడి, అన్ని పార్టీల నాయకుల కాళ్లు మొక్కి, పద్మశాలి వ్యాపారులను బిల్లుల పేరుతో బ్లాక్ మెయిల్ కు పాల్పడి సిరిసిల్లలో చావుతప్పి కన్నులొట్టపోయినట్టు గెలుపొందింది వాస్తవం కాదా అని కేకే మహేందర్రెడ్డి ప్రశ్నించారు. సిరిసిల్ల ప్రాంతంలో 450 కోట్ల బకాయిలు పెట్టిపోయిన దద్దమ్మ కేటీఆర్ అంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్,పిసిసి ప్రచార కమిటీ సభ్యులు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నరసయ్య, గోలి వెంకటరమణ, ఆకునూరి బాలరాజు, మ్యాన ప్రసాద్, అడ్డగట్ల శంకర్, సామల దేవదాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడుపు శ్రీదేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు వేలుమూల స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

### గత నాలుగు సంవత్సరాల్లో నగరంలో జరిగిన

# అభివృద్దే మా పాలకవర్గ పారదర్శకతకు నిదర్శనం

**- మేయర్ యాదగిరి సునీల్ రావు**

**- ప్రశాంతంగ ముగిసిన నగరపాలక సంస్థ సాధరణ సర్వ సభ్య సమావేశం**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



గత 4 సంవత్సరాల్లో నగరంలో జరిగిన అభివృద్దే మా పాలకవర్గ పారదర్శకతకు నిదర్శనమని.... పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి...ప్రజా సమస్యలను పరిష్కరించామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. మిగిలిన సంవత్సర కాలంలో పెండింగ్ సమస్యలన్ని పరిష్కరించి ప్రజలకు సౌకర్యాల కల్పిస్తామన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ నూతన సమావేశం మందిరంలో సోమవారం రోజు సాధరణ సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరగింది. మేయర్ యాదగిరి సునీల్ రావు అద్యక్షతన, నగరపాలక సంస్థ కమీషనర్ బోనగిరి శ్రీనివాస్ సమక్షంలో 22 ఎజెండా అంశాలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రశ్నోత్తర సమయంలో పాలకవర్గ సభ్యులు డివిజన్ల వారిగా గత 4 సంవత్సరాల్లో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ల సహకారంతో జరిగిన అభివృద్ధి, పరిష్కరించిన ప్రజా సమస్యలు, పెండింగ్ సమస్యల పై 3 న్నర గంటల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది. పాలకవర్గ సభ్యులు ప్రస్తుతం ఎదుర్కుంటున్న ప్రజా సమస్యలను సభా దృష్టికి తేగా... వాటి పరిష్కారం పై అధికారులకు మేయర్ ఆదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా నగరంలో కుక్కలు, కోతులతో ప్రజలు ఎదుర్కుం టున్న ఇబ్బందులను పాలకవర్గ సభ్యులు సభాధ్యక్షులకు వివరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో సాధరణ సర్వ సభ్య సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహకారంతో గత 4 సంవత్సరాల మా పాలకవర్గ పాలనలో కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ప్రస్తుతం 132 కోట్ల సీఎం అస్యూరెన్స్ నిధులతో డివిజన్ లలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే జరుగుతున్న పనులను పూర్తి చేసి... మిగిలిన మా పాలకవర్గం సంవత్సర కాల వ్యవధి లో పెండింగ్ పనులను కూడ పూర్తి చేసి నగరాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రత్యేకంగా విలీన గ్రామాల డివిజన్ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. నగరంలో పెండింగ్ మంచి నీటి సరఫరా పైప్ లైన్ పనులేమైనా ఉంటే పూర్తి చేసి....నీటి సరఫరా లీకేజీలను పూర్తి స్థాయిలో అరికడుతామన్నారు. నగరంలో కుక్కలు, కోతుల బెడదకు సంబంధించిన చర్యలు నిరంతర ప్రక్రియ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు నగర వ్యాప్తంగా 36 లక్షల రూ. ఖర్చు చేసి కుక్కలకు బర్థ్ కంట్రోల్ ఆపరేషన్లు చేశామని తెలిపారు. 20 లక్షల రూపాయల తో నగరంలో 2400 కోతులను డివిజన్ వారిగా పట్టి... అడవి ప్రాంతంలో వదిలేయడం జరిగిందని తెలిపారు. మా పాలకవర్గ సంవత్సర పదవి కాలంలో సభ్యులు సభ దృష్టికి తెచ్చిన పెండింగ్ సమస్యలన్ని పరిష్కరించి నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అంతే కాకుండా నగరంలోని పెండింగ్ పార్కులను త్వరలోనే పూర్తి చేయడంతో మిగిలిన జంక్షన్ల కూడ సుంధరీకరిస్తామన్నారు. మహనీయులను గౌరవించుకోవం మన బాధ్యత కాబట్టి వన్ టౌన్ చౌరస్తా హైలాండ్ జంక్షన్ ను సుంధరీకరించి... చక్కటి హైలాండ్ తో తెలంగాణ తల్లి విగ్రహం, చొక్కరావు విగ్రహాలను యధాస్థనంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి పెట్టి ఇప్పటికే చాలా అభివృద్ధి పనులు పూర్తి చేశామని. ..నిధుల లభ్యత ప్రకారం పెండింగ్ సమస్యలను కూడ పరిష్కరించి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. మా పాలకవర్గం ఆయాంలోనే కరీంనగర్ నగరాన్ని రాష్ట్రం రెండో గొప్ప నగరంగా మార్చి... మిగితా కార్పోరేషన్లకు ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. ఈ సర్వ సభ్య సమావేశంలో పాలవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు పెరుక మల్లారెడ్డి

**- ఎంపీ బండి సంజయ్**

సూర్య కొడిమ్యాల/గంగాధర

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియో జక వర్గం లోని గంగాధర మండల కేంద్రములో క్రీ.శే పెరుక మల్లారెడ్డి జాపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన చింతకుంట టీంకు రూ.30 వేల నగదుతో పాటు ట్రోఫీని కరీంనగర్ ఎంపీ బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



కుమార్ అందజేశారు. వీరితోపాటు రన్నరప్ గా నిలిచిన గంగాధర జట్టుకు రూ.20 వేలతోపాటు బహుమతి అందజేశారు. వీరితోపాటు చిన్నారు లతో కూడిన క్రికెట్ టీంలకు సైతం బండి సంజయ్ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ ఈ టోర్నీలో భాగంగా 64 టీంలు పాల్గొని 20 రోజులపాటు క్రికెట్ పోటీలు నిర్వహించడం మామూలు విషయం కాదు. ఇది నిజంగా అభినంద నీయం. గెలిచిన టీం కు ప్రత్యేక అబినందనలు పెరుక మల్లారెడ్డి నిత్యం ప్రజా సమస్యలపై పోరా డిన నాయ కుడు క్రమ శిక్షణ, పట్టుదలకు మారు పేరు. సొంత డబ్బును ఖర్చు పెట్టి బీజేపీని బలోపేతం చేసిన నాయకుడు పెరుక మల్లారెడ్డి. చనిపోవ డానికి ముందు రోజు కూడా ఆయ నతో మాట్లాడిన పార్టీ గురించే చర్చించారు. ఆయన



జాపకార్థం వారి కుమారుడు శ్రవణ్ క్రికెట్ పోటీలు నిర్వహిం చడంతో పాటు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నందుకు ఆనందంగా ఉంది. వారికి అన్ని విధాలా అండగా ఉంటాం. అలాగే మండలంలోని చెర్లపల్లి (ఎన్) గ్రామంలో అతర్గత సీసీ రోడ్లను ప్రారంబించారు. ఆయ న వెంట మండల బీజేపి పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ... పేదల పార్టీ

**- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**- నూతన గ్రామపంచాయతీ కార్యాలయాలు ప్రారంభం**

సూర్య ధర్మపురి:

కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టబడి ఉంటుందని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మపురి మండలంలోని ఆరెపల్లి, బుర్గుపల్లె గ్రామల నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ కార్యాలయల ప్రారంభోత్సావ కార్యక్రమంలో మమల్ని భాగస్వాములను చేసినందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి పెంపు వంటి హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాటి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి గ్యారెంటీని అమలు చేసి తీరుతామని, ఆరెపెల్లి, బుర్గుపల్లె గ్రామాలకు సంబందించిన పలు సమస్యలను తన దృష్టికి వచ్చాయని ఆ సమస్యలను తొందరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోర్లకుంట కమల, ఉప సర్పంచ్ సుధాకర్. ఎంపిటిసి రవిత, ఎంపీపీ చిట్టిబాబు, జెడ్పిటిసి బత్తిని అరుణ, ధర్మపురి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింహరాజ్ ప్రసాద్, సుముక్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్ నిర్మాణం

(మొదటి పేజి తరువాయి)

సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విచ్చేసిన బండి సంజయ్ ఎంపీ నిధుల కింద రూ.10 లక్షలతో నిర్మించిన సోలార్ పవర్ జనరేషన్ సిస్టమ్ ను పరిశీలించారు. సోలార్ పవర్ వల్ల మంచి నీళ్లు, కరెంట్ సహా విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం కలుగుతోందన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ మహిళా కళాశాల విద్యార్థినుల కోసం రూ.10 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో సోలార్ పవర్ జనరేషన్ సిస్టమ్ ను ఏర్పాటు చేశాను. దీనివల్ల కరెంట్, మంచి నీటి ఇబ్బందులు తొలగిస్తాయి. త్వరలో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం కేంద్ర నిధులతో ప్రత్యేక హాస్టల్ నిర్మించేందుకు క్రుషి చేస్తా. అంతేగాదు, కరీంనగర్ మహిళా డిగ్రీ కాలేజీని టాప్ కాలేజీగా తీర్చిదిద్దేందుకు నా వంతు క్రుషి చేస్తానని అన్నారు.సర్పంచులు వచ్చే వారం నుండి ఆందోళన చేసేందుకు సిద్ధమైనట్లు వార్తలు చూసిన. సర్పంచుల పోరాటం న్యాయమైనదే. మా పార్టీ నాయకత్వంతో మాట్లాడి సర్పంచుల పోరాటానికి మద్దతిస్తామని అన్నారు.మాజీ ఎంపీ వినోద్ కుమార్ నాన్ లోకల్. ఆయన ఏనాడూ కరీంనగర్ ప్రజలను పట్టించుకోలేదు. ఏనాడూ ప్రజలను కలవలేదు. ఎన్నికలొస్తున్నాయని తెలిసి డ్రామాలాడుతున్నడు.. ఆయన మాటలను ఎవరూ పట్టించుకోరు. సొంత పార్టీ కార్యకర్తలే ఆయనను పట్టించుకోవడం లేదని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 350కిపైగా స్థానాల్లో గెలవడం ఖాయం. తెలంగాణలో 10కి పైగా స్థానాల్లో విజయం సాధిస్తాం. ఐఎన్డీఐఏ కూటమి కుక్కల చింపిన విస్తరిలా మారింది. ఎన్డీఏ కూటమిలో చేరే పార్టీలకే భవిష్యత్తు ఉంటుంది. తెలంగాణలోనూ బీజేపీలో చేరే నాయకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై కమిటీ ఏర్పాటు

(మొదటి పేజి తరువాయి)

చేపట్టింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ కమిటీలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని నియమించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభ సిపారసుల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్‌గా 10 మందితో ప్రభుత్వం ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కో చైర్మన్‌గా వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, సభ్యులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, బోధన్,మెదక్ ఎమ్మెల్యేలు పి, సుదర్శన్ రెడ్డి, రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, వ్యవసాయ శాఖ సెక్రెటరీ, నిజాం షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్, కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్ లను నియమించింది .కమిటీలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని నియమించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభ సిపారసుల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్‌గా 10 మందితో ప్రభుత్వం ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కో చైర్మన్‌గా వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, సభ్యులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, బోధన్,మెదక్ ఎమ్మెల్యేలు పి, సుదర్శన్ రెడ్డి, రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ,వ్యవసాయ శాఖ సెక్రెటరీ, నిజాం షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్, కమిషనర్,మేనేజింగ్ డైరెక్టర్ లను నియమించింది.

# జీవన్ రెడ్డి రాజకీయ కక్షపూరిత వైఖరి మానుకోవాలి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వయసు మీద పడి రాజకీయ కక్ష పూరిత వైఖరి అవలంబించడం వారి స్తాయికి సరికాదు అని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్, తెలంగాణ భవన్ లో సోమవారం జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబితాపూర్ సర్పంచ్, హబ్సిపూర్ సర్పంచ్ ,జెడ్పీ ఛైర్మెన్ కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ నాయకులపై విజిలెన్స్ కమిటీ, జిల్లా అధికారులకు హుకుం జారీ చేయటం భాధాకరం అన్నారు. బిఆర్ఎస్ ప్రబుత్వం లో కాంగ్రెస్ సర్పంచులు ఉన్న చోట్ల సైతం మేము అభివృద్ధికి సహకరించాము అన్నారు. బెల్ట్ షాప్ లు,మద్యం పాలసీ పై అనునిత్యం గతంలో విమర్శించిన జీవన్ రెడ్డి 60 రోజుల్లో ఎన్ని బెల్టు షాప్ లు మూసివేయించారో చెప్పాలి అని ప్రశ్నించారు. 420 హామీలు ఇచ్చి 6 గ్యారంటీ ల పైనే మాట్లాడుతున్నారు అని విమర్శించారు. అన్ని హామీలు అమలు చేస్తారా చేయరా చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు రుణ మాఫీ 2 లక్షలు ఎప్పుడు చేస్తారో చెప్పాలని



అన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నేడు రోజుకు 6వేల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు అవుతుంది, ఎస్సారెస్పీ నీరు జగిత్యాల నియోజకవర్గ చిట్ట చివరి భూములకు, ఒక్క ఎకరం ఎండకుండా ఇవ్వాలి అన్నారు. గత ప్రభుత్వం లో రైతులకి పంట సాగు కి నీళ్ళు ఎలా వచ్చాయి, ఇప్పుడు ఎందుకు రావడం లేదని, మేడిగడ్డ పిల్లర్ ను ఎందుకు రిపేర్ చేస్తలేరు, భారీ వర్షాలు వరదల నేపద్యం లో పిల్లర్ దెబ్బతిన్నది అని తెలిపారు. రాహుల్ గాంధీ అన్ని పంటలకు 500 బోనస్ ఇస్తామని చెప్పారు.ఎప్పటి నుండి అమలు చేస్తారో చెప్పాలన్నారు. పసుపుకు 15,000 మద్దతు ధర ఇస్తామని అన్నారు.పసల్ భీమా యోజన పథకం ఏమైంది అని ప్రశ్నించారు. రాజకీయాలు అభివృద్ధి సంక్షేమం లో చూపించాలి కానీ తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెట్టె ప్రయత్నం చేయటం తగదు అని హితవు పలికారు. గతం లో ఎంపీ ఎన్నికల్లో సైతం ఇధే సర్పంచ్ వారి అనుచరులపై ఎస్సీ,ఎస్టీ కేసు పెట్టారని ఈసందర్భంగా గుర్తు చేశారు. జెడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ జగిత్యాల మాజీ మునిసిపల్ చైర్మెన్ విజయలక్ష్మి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని విమర్శించడం హాస్యాస్పదం అని అన్నారు. ఉచిత బస్ వల్ల తగినంత బస్ లు లేక సీట్లు దొరకక మహిళలు ఇబ్బందులకు గురి అవుతున్నారని కేటిఆర్ మాట్లాడారు. ఉచిత బస్ వల్ల ఆటో కార్మికుల ఉపాధికోల్పోయారు, అన్నీ గ్రామాలకు బస్ లు నడపడం వల్ల మహిళలు సౌకర్యం గా ఉంటుంది అని పేర్కొన్నారు. బస్ లు సరైన సమయం లో రాక ,స్టాప్ ల వద్ద ఆపకుండా వెళ్ళడం వల్ల మహిళల రక్షణకు ,భద్రతకు ఇబ్బందిగా మారిందని అన్నారు. ప్రతి పక్షాలు 6 గ్యారంటీల ను టార్గెట్ చేయాలి గాని ప్రతిపక్షాలని కాదు అని హితవు పలికారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, సర్పంచ్ రాజేశ్వర రెడ్డి,నాయకులు అంకం సతీష్, అంకతి మల్లయ్య,వీరబత్తిని శ్రీనివాస్, సుమన్ రావు,పట్టణ యూత్ అధ్యక్షులు కత్రోజ్ గిరి,శరత్ రావు,రాజు ఏనుగుల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## సాంస్కృతిక కార్యక్రమాలతో మానసిక నైపుణ్యత పెరుగుతుంది

**సూర్య ధర్మపురి:**



సాంస్కృతిక కార్యక్రమాలతో మానసిక నైపుణ్యత పెంపొందుతుందని ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఆంగ్లో వేదిక్ కాన్వెంట్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఓల్డ్ టీటీడీ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన క్రీడా సాంస్కృతిక దినోత్సవ వేడుకలకు లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన ప్రశంసించారు. విద్యతోనే అన్ని సాధ్యమని నేటి బాలురే రేపటి పౌరులని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంగనభట్ల దినేష్, ప్రిన్సిపాల్ తోట శంకర్, మేనేజ్మెంట్ డైరెక్టర్ గట్ల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకురాలు సంగనబట్ల సంతోషి దినేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..

## సీనియర్ సిటీజేన్లకు సర్కారు భరోసా

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.**

**సూర్య జగిత్యాల టౌన్**



సీనియర్ సిటిజెన్లకు సర్కారు అన్ని విధాలుగా భరోసా కల్పిస్తున్నదని, వారికి తాను అండగా ఉంటానని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం జగిత్యాల ఇందిరా భవన్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా,డివిజన్,మండల,పట్టణాల ప్రతినిధులు ఎమ్మెల్సీ ని కలిసి తమ సమస్యలను వివరించారు.అనంతరం అసోసియేషన్ ముద్రించిన 2024 డైరీలను,అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం ప్రత్యేక పిలుపు పుస్తకాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కనిపెంచి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్దాప్యంలో పిల్లలు పోషించడం వారి కనీస బాధ్యత గా మెలగాలని సూచించారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు.2019 లో కేంద్రప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణ చట్టం లో చేసిన ప్రయోజనకర సవరణలను 5 ఏళ్ళు గడిచినా అమలు చేయక పోవడం శోచనీయమన్నారు. తమ సమస్యల పరిస్కారం కోసం చట్ట సవరణకు ప్రధాన మంత్రి మోదీకి రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ కమిటీలు పోస్టు కార్డులపై వినతులు రాసి పంపినా పట్టించుకోకుండా ఉండడంను తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.విశ్వనాథం,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఆశోక్ రావు,ప్రసాద్,మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ, సంయుక్త కార్యదర్శి ఏ.గంగారాం,పట్టణ కార్యదర్శి మానాల కిషన్, కోశాధికారి సింగం గంగాధర్,మైనారిటీ వింగ్ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్, కార్యదర్శి ఎం.డి.ఎక్బాల్, యాకూబ్ హుస్సేన్,పుత్రయ్య, కొండాపూర్, కార్యవర్గ ప్రతినిధులు దేవేందర్ రావు,కండ్లే గంగాధర్, గంగారెడ్డి,రాజ గోపాల చారి,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రహ్మణ సంగం అధ్యక్షునికి సన్మానం

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన జగిత్యాలకు చెందిన సంకోజి వెంకట రమణను జగిత్యాల కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో సోమవారం శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంకోజి రమణ మాట్లాడుతూ ఈ ఎన్నిక నాకు మరింత బాధ్యత పెంచిందని, సంగ పురోభివృద్ధికి ఎల్లపుడు పాటుపడుతు ముందుకెళుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలిశెట్టి రాజు, కందుకూరి నాగరాజు, న్యాయవాది భూసారపు శ్రీనివాస్ గౌడ్, పడాల సత్యం, దండే గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికరాటే పోటీల్లో పథకాలు సాధించిన కోరుట్ల విద్యార్థులు

**సూర్య- కోరుట్ల**



ఈనెల28న పద్మనాయక ఫంక్షన్ హాల్ మంచిర్యాల లో 1వ ఇంటర్నేషనల్ కరాటే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (తెలంగాణ ఐ కే ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో నేషనల్ ఓపెన్ ట్ అల్ స్టైల్స్ కరాటే ఛాంపియన్ షిప్ - 2024, జాతీయ స్థాయిపోటీలు జరిగాయి. ఈ పోటీల్లో కోరుట్ల కి చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు సీనియర్ జూనియర్ కటా కుమ్మితే విభాగంలో రసవత్తరంగా పోటీ పడి 11 పతకాలు సాధించారని కోచ్ అల్లే రమేష్ తెలిపారు, కోరుట్ల కరాటే విద్యార్థులు జాతీయ కరాటే పోటీల్లో కటా కుమ్మితె విభాగంలో సత్తా చూపి షణ్ముఖ తేజ - 2 బంగారు పతకాలు, ఇందూరి హర్షిత్ - 1 బంగారు పతకం , శ్రీమహా - 1 బంగారు పతకం, హాసిని - 1 బంగారు పతకం, 1 వెండి పతకం, జాహ్నవి - 1 బంగారు పతకం, 1 కాంస్య పతకం, జి. వరుణ్ - 1 బంగారు పతకం, 1 కాంస్య పతకం, భన్సీదర్ - 1 కాంస్య పతకలు మొత్తం 7 - బంగారు పతకాలు, 1 - వెండి పతకం, 3 - కాంస్య పతకాలు సాధించ గాటోర్నమెంట్ ఆర్గనైజర్ ఎం. నాగలక్ష్మి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కోరుట్ల కరాటే టీమ్ ఇన్ని పతకాలు సాధించినందుకు గాను తెలంగాణ చీఫ్ కే. వసంత్ కుమార్ , సెన్సయి ఇప్ప శ్రీనివాస్ , సెన్సయి మన్నన్ విద్యార్తినీ విద్యార్థులను, కోచ్ అల్లె రమేష్ లను అభినందించారు.

## వరిలో కాండం తొలుచు పురుగు నివారణ పై అవగాహన

**సూర్య మల్లాపూర్**



యాసంగి వరిలో కాండం తొలిచే పురుగు ఉధృతం అవుతున్న నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య సూచించారు. ఈ మేరకు మండలంలోని పాతదామరాజ్ పల్లి, వాల్గోండా గ్రామాల్లో సోమవారం పంట పొలాలను పరిశీలించి కాండం తొలిచే పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 19వేల ఎకరాల మేర వరి సాగు జరుగుతుందని కోన్ని చోట్ల నారుమడి దశలో వున్నాయని నారుమడిలో పురుగును గుర్తించినట్లయితే కార్బోఫ్యూరాన్ గుళికలు 800 గ్రా. లేదా 600 గ్రా. ఫిప్రోనిల్ గుళికలు వేయాలని, నారుమడిలో వేయకపోతే నాటు వేసిన 15 రోజుల తర్వాత కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి10 కేజీలు, కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 4జి గుళికలు ఎకరానికి 8 కిలోలు, లేదా క్లోరంత్రనిలిప్రోల్ ఎకరానికి 4 కిలోలను 25 కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో వేయాలని తెలిపారు.

## కలెక్టరేట్ ఎదుట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఆందోళన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ లబ్ధిదారులు సోమవారం ఆందోళన చేపట్టి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ రెండు నెలలుగా ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లలో ఉంటున్నామని అధికారులు వచ్చి ఖాళీ చేయమంటున్నారని వాపోయారు. కనీసం తాగడానికి నీరు కూడా లేని పరిస్థితి ఉందని గత ఐదు రోజులుగా కరెంట్ కట్ చేయడంతో చీకట్లోనే మగ్గుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేంటని అడిగితే కేవలం ఇందిరమ్మ ఇండ్లకు మాత్రమే 200 యూనిట్ల లోపు కరెంట్ ఫ్రీ అని కెసిఆర్ ఇచ్చిన ఇండ్లకు వర్తించదని అధికారులు చెబుతున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారులు కలగజేసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు

## గణనాథునికి ప్రత్యేక పూజలు

**సూర్య ధర్మపురి:**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంకష్టహర చతుర్థి సందర్భముగ అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో గల గణపతికి గణపతి ఉపనిషత్తులతో అభిషేకం, విశేషపూజలు, హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటి చైర్మన్ ఇందారపు రామయ్య, కమిటి సభ్యులు, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అభిషేకం పురోహితులు బొజ్జ రాజగోపాల్అర్చకులు విశ్వనాథ శర్మ, సాయికుమార్, భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన యువ న్యాయవాదులు అల్లే పురుషోత్తం- వనితల కుమారుడు విశ్వవాక్ సేన్ పుట్టినరోజు పురస్కరించుకొని వద్దే లింగాపూర్ (లోక్యా నాయక్ తండా) గ్రామంలో గల ఓ నిరుపేద వృద్ధురాలు కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల పేరా వేలాది రూపాయలు ఖర్చు చేసే బదులు వాటిలో కొంతవరకు అవసరం ఉన్నవారికి సహాయం చేస్తే వారి కడుపు నిండుతుందని,ఈ దిశగా యువతరం ఆలోచించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ జిల్లా సభ్యులు భూక్య గంగాధర్ నాయక్,నాయకులు చింతకుంట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం గడపాలి

**- ఉద్యోగ విరమణ పొందనున్న అధికారులకు ఆత్మీయ సన్మానం - జిఎంలు నరేంద్ర సుధాకరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసి ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం గడపాలని ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సెంటినరీ కాలనీ లోని జీఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో సేఫ్టీ జీ.ఎం రామగుండం రీజియన్ గా విధులు నిర్వహిస్తూ ఈ నెల 31 న ఉద్యోగ విరమణ పొందనున్న ఎస్. సాంబయ్య, సివిల్ ఏ.జీ.ఎం క్వాలిటీ మేనేజ్మెంట్ ఆర్జీ రీజియన్ పీ. ప్రసాద రావు లను ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు, ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ



సందర్భంగా జిఎం లు మాట్లాడుతూ ఎస్.సాంబయ్య సింగరేణి సంస్థలో 42 సంవత్సరాలు, పీ. ప్రసాద రావు 35 సంవత్సరాలు వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం లు డి.బైద్య, గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారులు నలజాల రాధాకృష్ణ, ఎన్.రమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ,ఏరియా సర్వే అధికారి జైనుల బద్దిన్, సివిల్ డీ.జీ.ఎం పద్మ రాజు,సి. హెచ్.పీ డి.జీ.ఎం కాశీ విశ్వేశ్వర రావు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పీ. రాజా రెడ్డి, క్వాలిటీ అధికారి బి.వి.సత్యనారాయణ లతో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.




## పది లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి....

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాబోయే 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. గత ఏడాది 10వ తరగతి పరీక్షల్లో పెద్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని, ప్రస్తుత సంవత్సరం ప్రణాళికా బద్ధంగా విద్యా బోధన చేస్తూ మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని తెలిపారు. పాఠశాలలో సెలవు దినాలలో సైతం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి సైతం 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించాలని, ఇంటి వద్ద విద్యార్థులు అధిక సమయం చదువుకునేలా, విద్యార్థులకు ప్రశాంత వాతావరణం కల్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల రావు, మండల విద్యాశాఖ అధికారి కవిత, మండల పంచాయతీ అధికారి కిరణ్, ప్రధానోపాధ్యాయులు రాగమయి, సంబంధిత అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి వర్క్ షాప్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మెకానికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5, 6 వ తేదీల్లో నిర్వహించే జాతీయ స్థాయి వర్క్ షాప్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అన్నారు. క్వాడ్కాప్టర్ డ్రోన్ అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే వర్క్ షాప్ పోస్టర్ ను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. స్పేస్ ఛేజ్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగే వర్క్ షాప్ లో పాల్గొనే విద్యార్థులు 450 రూపాయలతో రిజిస్ట్రేషన్ ను ఫిబ్రవరి 4వ తేదీ లోపు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సలహాదారు వీ.స్వప్న, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ బి.ఈశ్వర్, యు.హర్షిత, సింగారపు శివరామకృష్ణ. విద్యాసాగర్, మధు, శివకృష్ణ, అరుణ్, మెకానికల్ విభాగానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే పౌరహక్కుల దినోత్సవం

**సూర్య ముత్తారం**



ప్రతి నెలాఖరున జరుపుకొను పౌర హక్కుల దినోత్సవం నేడు ముత్తారం గ్రామంలో జరుపబడునని ముత్తారం మండల తహశీల్దార్ బండి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీలపై జరుగు దాడులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ఇట్టి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ సంఘం, దళిత సంఘం నాయకులు తప్పకుండా పాల్గొనాలని కోరడం జరిగింది.

## సీఎంఓఏఐ అధ్యక్షుడిగా లక్ష్మీపతి గౌడ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఓఏఐ) అధ్యక్షుడిగా తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందారు. సింగరేణి బ్రాంచ్ ఈసీ ఎన్నికల్లో మణుగూరు ఏరియా పీకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ అధ్యక్షుడిగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా ఆర్జీ- 3 ఏరియాకు చెందిన పొనుగంటి శ్రీనివాస్, కార్పొరేట్ ఏరియాకు చెందిన రాజీవ్ కుమార్ విజయాన్ని కైవసం చేసుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఆర్జీ-2 ఏరియాలో ఓసీపీ-3 ఈఅండ్ఎం విభాగంలో ఎస్ఈ గా పని చేస్తున్న పెద్ది నర్సింహులు గెలుపొందారు. సహాయ కార్యదర్శులుగా ఆర్జీ-1 ఏరియా డిప్యూటీ సీఎంఓ రాంపోగు కిరణ్ రాజ్ కుమార్, భూపాలపల్లి ఏరియాకు చెందిన సిహెచ్.రాజగోపాల్, కార్పొరేట్ కార్యాలయ కోశాధికారిగా ఇజ్జగిరి నరేష్, సహాయ కోశాధికారిగా బి.రాజ్ పాల్ ఎన్నికయ్యారు. వీరందరికి పలువురు అభినందనలు తెలిపారు.

## బైపాస్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి బైపాస్ నిర్మాణానికి పెద్దపల్లి మండలం పెద్ద కలువల గ్రామం నుండి అప్ప న్నపేట గ్రామం వరకు బైపాస్ నిర్మాణానికి కావలసిన స్థల పరిశీలన ను సోమవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక అధికాం ులతో కలిసి పరిశీలన చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేస్తామని అన్నారు.ఎన్నో ఏళ్లుగా పెద్దపల్లి ప్రజలు ఎదురుచూస్తున్న బైపాస్ నిర్మాణానికి ఎమ్మెల్యే స్థల పరిశీలన చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బైపాస్ నిర్మాణం వల్ల పట్టణంలో ట్రాఫిక్ తో పాటు తరచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించవచ్చనీ అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి , ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యవర్గ ఎంపిక.

**సూర్య ఓదెల**



సదాశయ ఫౌండేషన్ కార్యవర్గాన్ని సోమవారం రోజు జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు మండలానికి చెందిన మెరుగు భీష్మా చారిని జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షునిగా టీ శ్రావణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శిగా సి హెచ్ లింగమూర్తి, గౌరవ అధ్యక్షులుగా సాన రామకృష్ణారెడ్డి ,ముఖ్య సలహాదారుగా నూక రమేష్, మారండి రాజిరెడ్డి ,టెక్నికల్ సలహాదారుగా డి టి వెంకటస్వామి, కార్యదర్శిగా మెరుగు భీష్మాచారి, మీడియా కార్యదర్శి ఎస్.కె వాసు, ప్రచార కార్యదర్శి రామ్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా ముఖ్య బాధ్యులను కూడా ఇదే సమావేశంలో ఎన్నుకున్నారు. జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ భీష్మాచారి మరెన్నో ఉన్నత పదవులు పొందాలని శ్రావణ్ కుమార్, లింగమూర్తి, లయన్ త్రివేది, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, అప్పడిపల్లి సర్పంచ్ కోమలత శ్రీనివాస్, ఓదెల మండల సదాశయ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ వేణు, డాక్టర్ వెంకటేష్, భీమన పల్లి పృథ్వీరాజ్, ఆడెపు భాస్కర్, సత్యం, సంతోష్, రాజు, నిఖిల్, మల్లేశం, వెంకటేశ్వర్లు తదితరులు మీరు భీష్మాచారని అభినందించారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**పెద్దపల్లి ఎంవిఐ సిరాజ్.**

**సూర్య-పెద్దపల్లి**



వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పెద్దపల్లి ఎంవిఐ సిరాజ్ ఆటోడ్రైవర్లకు సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సంద ర్భంగా పెద్దపల్లి మండలం అందుగులపల్లిలో బసంత్ నగర్, కన్నాల దేవునిపల్లి, అందుగులపల్లి అడ్డాల ఆటో డ్రైవర్లకు సోమవారం అవగాహణ కల్పించారు. వాహన ధృవ పత్రాలు కలిగి ఉండాలని, అధిక వేగాన్ని నియంత్రించి సురక్షితంగా ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చాలని తెలిపారు. వాహనాలకు సరియైన ధృవ పత్రాలు లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పందిల్ల లక్ష్మణ్, ఆయా ప్రాంతాల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సింగిల్విండో చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని అప్పన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకమండలి చైర్మన్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. 13 మంది సభ్యులు కలిగిన పాలకమండలిలో చైర్మన్ దాసరి చంద్రారెడ్డి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 11 మంది సభ్యులు ఓటేశారు. ఉపాధ్యక్షుడు చింతపండు సంపత్ ను తాత్కాలిక చైర్మన్గా నియమించినట్లు జిల్లా సహకార అధికారి శ్రీ మాల తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో శివ జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం కుమారుడు బండారి శివ పుట్టిన రోజు వేడుకలు తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో జరిగాయి. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ జెడ్పిటిసి ఎల్లే రామ్మూర్తి, ఎంపిటిసి తీగల సమ్మయ్య, నాయకులు గొర్రె నరేష్, ఎరుకల ఓదెలు, గిరవేన ప్రవీణ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ లో సింహం బొమ్మ ధ్వంసం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ ప్రధాన రహదారి వద్ద గల సింహం బొమ్మను సోమవారం తెల్లవారు జామున ధ్వంసం అయింది. గుర్తు తెలి యని వారు ఎవరైనా ధ్వంసం చేసారా, ఏదైనా వాహనం ఢీ కొట్టిందా అని పోలీసులు విచారణ చేపట్టారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

**సూర్య పెద్దపల్లి**

కరీంనగర్ V6 స్టాఫ్ రిపోర్టర్ పూదరి వెంకటేష్ తండ్రి పూదరి రాజేశం ఇటీవల అనారోగ్యం తో మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తో కలిసి మృతుని స్వగ్రామమైన పెద్దపల్లి పట్టణంలోని ర%శీ%గంపల్లి లోనీ నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఓదార్చారు.కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి నిరసన

**సూర్య - మానకొండూర్ :**
డయాస్ మీద సీటు తొలగింపుపై మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్ గౌడ్ నిరసన తెలిపారు. ప్రతి మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ అధ్యక్షతన ఎమ్మెల్యే, తహశీల్దార్, ఎంపీడివో, జడ్పీటీసీ డయాస్ మీద కూర్చొండి ఆయా గ్రామాలలోని సమస్యలను విని సమస్యలను పరిష్కరించేవారు. ఈ రోజు జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో డయాస్ ముందు కుర్చీలో జడ్పీటీసీ స్టిక్కర్ అంటించారు. డయాస్ మీద ఎమ్మెల్యే, ఎంపీపీ, తహశీల్దార్, ఎంపీడివో కూర్చున్నారు. దీంతో జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్ తో పాటు బీఆర్ఎస్ ఎంపీటీసీలు



సమావేశ మందిరంలోకి ప్రవేశించారు. సీటు తొలగింపుపై పోడియం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గతంలో డయాస్ మీద సీటు కేటాయించి ప్రస్తుతం సీటును తొలగించడం కక్షసాధింపేనని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకవచ్చారు. గతంలో ఎంపీపీ అనుమతితోనే జడ్పీటీసీ డయాస్ మీద కూర్చున్నాడని ప్రస్తుతం అలాంటి పద్దతి కొనసాగించేది లేదని ఎంపీపీ సులోచన తేల్చి చెప్పారు. ఎంపీటీసీల భర్తలు డయాస్ ముందుకు రావడం పట్ల మీకు అనుమతి లేదంటూ ఎంపీపీ సులోచన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టంలో ఉన్న విషయాన్ని చదివి వినిపించాలని ఎంపీడివో రాజేశ్వర్ రావు ఎమ్మెల్యే కోరగా ఆయన సభ్యులకు చదివి వినిపించారు. గతంలో మాదిరి మీదొరల పాలన సాగదు అని భవిష్యత్లో మీ ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని ఎమ్మెల్యే అన్నారు. గొడవ మరింత తీవ్రం కావడంతో సీఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడి నుంచి తీసుకెల్లారు..

## మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా పిట్టల వెంకటేష్

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గా పిట్టల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి డి. రాజు ఆధ్వర్యంలో సోమవారం మత్స్య సంఘం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా పిట్టల వెంకటేష్,ఉపాధ్యక్షులు గా చీకట్ల వీరయ్య, కార్యదర్శి గా పిట్టల రాజకుమార్, డైరెక్టర్లు గా గణవేణి రాము, చిల్ల కనకయ్య,చిల్ల సంతోష్ కుమార్,నూనె చందు,పిట్టల అంజయ్య, పిట్టల నర్సయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం, బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



ఇటీవల మృతి చెందిన దుకిరే రాజు కుటుంబానికి సోమవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ 5 వేల రూపాయలు, 25 కిలోల బియ్యం మానవత దృక్పథంతో పిల్లలకు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంపుల గట్టయ్య, నల్ల కొండల్ రెడ్డి, జడల శ్రీకాంత్, మోహన్ రెడ్డి తిరుపతి తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన టీజీపీప రాష్ట్ర అధ్యక్షుడు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దూకిరే రాజు (29) సంవత్సరాల యువ వ్యవసాయ కూలీ ఇటీవల పొలం పనులకు వెళ్లి పనులు పూర్తి చేస్తుండగా ఫిట్స్ రావడంతో పొలం ఒడ్డున పడిపోయి మృతి చెందాడు. ఆ విషయం తెలిసిన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) వారి గ్రామానికి వెళ్లి అతని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఫిట్స్ వచ్చి మరణించడం వారి కుటుంబానికి తీరని లోటని, నిరుపేదైన రాజు కుటుంబాన్ని వారి పిల్లల చదువుల కోసం పూర్తి బాధ్యత తనే తీసుకుంటానని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఇటీవల ఎమ్మెల్యేగా గెలుపొందిన పాడి కౌశిక్ రెడ్డి కి ఈ విషయాన్ని వాట్సఅప్ ద్వారా తెలియజేసి తన అనుచరుడికి కూడా తెలియపరచిన స్పందన లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో ఉన్నటు వంటి ప్రజలకు అండగా ఉంటానని, ప్రతి సమస్యకు మీ కుటుంబ సభ్యుడిగా ఉంటానని, ప్రలాభాలు పలికి గెలుపొందిన అతను కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయకపోవడం బాధాకరమని అన్నారు. శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తమ కుటుంబాన్ని పరామర్శించి అన్ని రకాలుగా అండగా ఉండాలని కోరారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. వీరి కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిజిపిఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీడి వెంకటస్వామి, కరీంనగర్ జిల్లా ఆర్య క్షత్రియ సంఘం యువసేన కోఆర్డినేటర్ గుండెకారి మధు, దూకిరే శ్రీనివాస్, రఘువరన్, రాజు, అజయ్, గోపి, బాబురావు, రాజవీరు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవరెడ్డి ఎంపిక పట్ల హర్షం

**సూర్య, హుజురాబాద్**



ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా హుజురాబాద్ పట్టణానికి చెందిన కోరెం సంజీవరెడ్డి రెండవసారి ఎంపిక కావడం పట్ల హుజురాబాద్ పట్టణ ట్రస్మా అధ్యక్షులు వకులాభరణం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యలపై రాష్ట్ర నాయకులు యాదగిరి శేఖర్ రావుతో కలిసి సంజీవరెడ్డి చేసిన కృషి వెలకట్టలేని అన్నారు. కరోనా సమయంలో కూడా పాఠశాలల సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కారం చేశారని అన్నారు. ఆయన సేవలు గుర్తించి తిరిగి సంజీవరెడ్డిని ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు ఎన్నుకున్నారని అన్నారు. సంజీవరెడ్డి ఎంపిక పట్ల ట్రస్మా రాష్ట్ర నాయకులు యాదగిరి శేఖర్ రావు, హుజురాబాద్ ట్రస్మా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి దాసరి కోటేశ్వర యాదవ్, మాజీ అధ్యక్షులు రాజ్ కుమార్ యాదవ్, మాడిశెట్టి ప్రసాద్‌లతో పాటు పలువురు కరస్పాండెంట్లు అభినందించారు.

## వాయిదా పడ్డ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం ప్రారంభోత్సవం చేయడానికి రంగం సిద్ధం కాగా శిలాఫలకంలో ప్రోటోకాల్ పాటించ లేదనే కారణంగా వాయిదా వేశారు. గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవంతో పాటు వైకుంఠధామం ప్రారంభోత్సవం చేయడానికి రంగం సిద్ధం చేసుకుని శిలాఫలకాలు పెట్టగా శిలాఫలకాలలో ప్రోటోకాల్ పాటించలేదని, వాయిదా వేయాలని అధికారులు సూచించడంతో వాయిదా వేసినట్లు గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకాలు తయారు చేయించిన తరువాత నూతన భవనాలను ప్రారంభం చేసుకుంటామని ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జమ్మికుంట సిఐ బర్బాటి రమేష్ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎస్సీ 57 ఉప కులాలను ఆదుకోవాలి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలోని ఎస్సీ 57 ఉప కులాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఎస్సీ 57 ఉప కులాల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సిరిపాటి వేణు కోరారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉప కులాలు 22 లక్షల జనాభా ఉందని, తమకు ప్రభుత్వంకు పలు రాయితీలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఎస్సీ ఉపకులాలకు 40 శాతం కేటాయించాలన్నారు. గతంలో అమలు చేసిన దళిత బంధు పథకంలో ఎస్సీ ఉప కులాలకు ప్రత్యేక కోట కేటాయించి 40శాతం అందించాలన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఎస్సీ ఉప కులాల సంఘానికి ప్రత్యేక కమ్యూనిటీ హాల్ కు స్థలం, భవన నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి వీలైనంత త్వరగా నిర్మించాలని ఆయన కోరారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక నియోజకవర్గ అధ్యక్షులుగా సాయి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



తెలంగాణ చేనేత ఐక్యవేదిక హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కుడికాల సాయి ఎంపికైనట్లు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు జడల చిరంజీవి తెలిపారు. చేనేత ఐక్యవేదిక ద్వారా పద్మశాలీల ఐక్యతకు కృషి జరుగుతుందని ఆయన తెలిపారు.

## గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగంపై కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగం చేసిన ఎలగందల్ గ్రామ సర్పంచ్, అప్పటి పంచాయితీ కార్యదర్శిలపై చర్యలు తీసుకొవాలని ఎలగందల్ గ్రామ ఎంపీటీసీ మంద రమేష్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలో దోమల నివారణ కోసం "ఫాగింగ్ మెషీన్" కొనుగోలు చేసినట్లుగా గ్రామ పంచాయితీ సాధారణ నిధుల నుండి రూ?లు 79,385/- తో తేది: 12-10-2022 రోజున చెక్ నం. 2319988900 ద్వారా చెల్లింపులు జరిపినట్లు నాకు సమాచార హక్కు చట్టం ద్వారా తెలిసినది. కానీ ఇప్పటికీ 16 నెలలు గడిచిపోయినా కూడా ఇప్పటి వరకు ఎలగందల్ గ్రామానికి ఫాగింగ్ మెషీన్ రాలేదనీ తెలిపారు. అట్టి ఫాగింగ్ మెషీన్ను కొనకున్నా కొన్నట్టుగా బిల్లులు సృష్టించి గ్రామపంచాయితీ సాధారణ నిధుల నుండి రూ?లు 79,385/- చెక్కు ద్వారా చెల్లింపులు జరిపినారు. దొంగ బిల్లులు సృష్టించి గ్రామ పంచాయితీ నిధులను దుర్వినియోగం చేసి అట్టి డబ్బులనునొక్కేసినట్లుగా స్పష్టంగా తెలుస్తున్నది. కాబట్టి గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపైన, చెక్కులపైన సంతకాలు చేసిన వారిపైన, అందుకు సహకరించిన అధికారులపైన, దొంగ బిల్లులు ఇచ్చిన దుకాణదారుడిపైన విచారణ జరిపి క్రిమినల్ కేసు నమోదు చేసి దుర్వినియోగమైన డబ్బులు రికవరీ చేయాలని విజ్ఞప్తి చేయుచున్నాననీ తెలిపారు.

## బాలల పరిరక్షణ కమిటీ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**సూర్య జమ్మికుంట 2**

జిల్లా సంక్షేమ శాఖ సమగ్ర బాలల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో హుజురాబాద్ సిడిపిఓ భాగ్యలక్ష్మి అధ్యక్షతన జమ్మికుంట ఎంపీడీవో కార్యాలయం లో మండల బాలల పరిరక్షణ కమిటీ శిక్షణ కార్యక్రమము ప్రారంభించారు ఈ సందర్భంగా తహసీల్దార్ రజని మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు విధి విధానాలు బాలల హక్కుల పరిరక్షణ బాలల చట్టాల గురించి వివరించారు బాల కార్మిక, బాల్యవివాహాల నిర్మూలన, లైంగిక వేధింపులు, భ్రూణ హత్యలు నిర్మూలన విద్యాహక్కు చట్టం వివిధ చట్టాల పైన గ్రామ స్థాయిలో అంగన్వాడీ కార్యకర్త ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వివిధ గ్రామస్థాయి అధికారులు అవగాహనా కలిగి ఉండాలి అన్నారు, బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరు సహకరించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు సంబంధించి ఏదైనా సమస్య దృష్టికి వస్తే కమిటీ దృష్టికి గాని పోలీసు వారి 100 కానీ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపీడీవో కల్పన, సిడిపిఓ భాగ్యలక్ష్మి, ఎస్సై రాజేష్, ఎం ఈ ఓ శ్రీనివాస్, బాలల పరిరక్షణ అధికారి రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపర్వైజర్ దూడం కుమారస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష, పద్మ, ఏ పిఎం శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ క్యూసియా, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ సాయి కిరణ్, పూజారులు,పాస్టర్లు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



## పీసీసీ కార్యదర్శిని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య, చొప్పదండి**



రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర పిసిసి కార్యదర్శి సత్తు మల్లేశంను సోమవారం పరామర్శించారు. మల్లేశం తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో వారి స్వగ్రామం కొలిమికుంటకు వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లేశం తండ్రి నర్సయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కౌన్సిలర్ కొట్టే అశోక్,పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, మునిగాల చందు,ముద్దసాని రంగన్న, మునగాల సుధాకర్ గౌడ్,నిజానపురం చందు, పెద్ది రాజేందర్,మావరపు రాములు, బొడిగ తిరుపతి,సత్తు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ తహాశీల్దార్ ను సన్మానించిన రేషన్ డీలర్ సంఘం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల డిప్యూటీ తహాశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన నిజాముద్దీన్ ను సోమవారం రేషన్ డీలర్ల సంఘం వారు శాలువా కప్పి సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి, ఉయ్యాల చంద్రమౌళి, అధ్యక్షుడు దాట్ల వసంత, కొండపాక ప్రవీణ్, పోతిరెడ్డిపల్లి రమణ, రెడ్డిపల్లి, మల్లన్నపల్లి, కిష్టం పేట, హరినాథ్ రెడ్డి, వల్భాపూర్ లు పాల్గొన్నారు.

# అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి

## -ప్రజావాణిలో వినతులు తీసుకున్న అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అర్జీలు అందజేయగా, ఉన్నతాధికారులు స్వీకరించి పరిష్కారానికి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సకాలంలో వాటిని పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు 18, ఉపాధి కల్పన కార్యాలయానికి 8, జిల్లా పంచాయతీ



కార్యాలయానికి 3, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 2, నర్సింగ్ కాలేజ్, గంభీరావుపేట, తంగళ్లపల్లి ఎంపీడీఓలకు, రోడ్లు భవనాలు, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్య అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, సర్వే శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 39 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

**దివ్యాంగుడి వద్దకు వెళ్లి..**

తన సమస్య పరిష్కరించాలని కోరుతూ ఎల్లారెడ్డి పేటకు చెందిన దివ్యాంగుడు బీ సంగమేశ్వర్ ప్రజావాణికి రాగా, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి అతడి వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సదరం సర్టిఫికెట్ లో వైకల్య శాతం సమస్యను పరిష్కరించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజంను ఆదేశించారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు ఆనంద్ కుమార్, మధుసూదన్, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పరీక్షల సమయంలో కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఈ మధ్యాహ్న అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తనను భాగం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి జీవితం తిరిగి రాదని ఈ సమయాన్ని వృధా చేయకుండా, కళాశాలలో అధ్యాపకులు చెప్పింది శ్రద్ధగా విని వాటిని పాటించాలన్నారు. మనిషి జీవితంలో ఒక చక్కటి మార్గాన్ని ఎన్నుకోవడానికి ఇంటర్మీడియట్ విద్యార్థి వయసు ముఖ్యమన్నారు.. ఈ సమయంలోనే సరైన నిర్ణయం తీసుకుంటే జీవితంలో స్థిరపడతామన్నారు. సమాజంలో చాలామంది ఫోన్లలో నిమగ్నమై తమ విలువైన కాలాన్ని వృధా చేసుకుంటున్నారని, అలా చేయకుండా సమయాన్ని మీ భవిష్యత్తు బాగు కోసం మంచిగా చదువుతూ ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులచే కలసి భోజనం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కు అవిశ్వాసం లేనట్టే

**సూర్య సిరిసిల్ల టౌన్**

నిన్నటి నుండి వివిధ సోషల్ మీడియా,ప్రచార మాధ్యమాలలో వస్తున్న సిరిసిల్ల పురపాలక సంఘ లో అవిశ్వాసం అనే వార్తను పురపాలక సంఘం చైర్ పర్సన్,కౌన్సిలర్ సభ్యులు ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్నటి రోజున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశానికి కొందరు కౌన్సిలర్లు వారి వ్యక్తిగత కారణాలతో హాజరు కాకపోవడంతో దీన్ని కొందరు స్వార్ధపరులు బిఆర్ఎస్ పార్టీ పై బురద జల్లే క్రమంలో సిరిసిల్ల పురపాలక సంఘంలో అవిశ్వాసం అనే అసత్యపు పుకార్లు సృష్టించగా ఈ వార్త సోషల్ మీడియా మొదలగు ప్రచారం మాధ్యమాల ద్వారా ప్రచారం జరిగింది. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కెసిఆర్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ మార్గదర్శకాల ప్రకారం తామంతా బిఆర్ఎస్ పార్టీలో ఐకమత్యంగా ఉన్నామని ఇదే ఐకమత్యతో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందేలా ముందుంటామని అన్నారు.పురపాలక సంఘ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల పురపాలక సంఘానికి కేటాయించిన దాదాపు 40 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు టెండర్ ప్రాసెస్ పూర్తి అయిన నూతన ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిలిచిపోయినా యి.తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిధులను వెంటనే విడుదల చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించి సిరిసిల్ల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అనవసరంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితువు పలికారు.



# ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈనెల 31న హైదరాబాదులో జరిగే ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహావిష్కరణ మహోత్సవానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం పిలుపునిచ్చారు. తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ హైదరాబాదులో జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దోసల చంద్రం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలలో అయినా కుటుంబాన్ని సైతం వదిలి అజ్ఞాతవాకి వెళ్లి, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసమే కాకుండా ఈ దేశంలో పేద ప్రజల కోసం గొంతుకనై తెలంగాణ ఉద్యమం కోసం కృషి చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచిన గద్దర్ అన్న ఆయన చేసిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై షెడ్యూల్ కులాల రాష్ట్ర అధ్యక్షులు మేకల కమలాకర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా కవులు కళాకారు లు ఉద్యోగ నాయకులు ఉద్యమ నాయకులు ప్రజాసంఘాలు దళిత సంఘాలు బహుజన సంఘాలు అన్ని పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు హాజరై విగ్రహావిష్కరణ సభలో భాగస్వాము కావాల్సిందిగా చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు సత్యనారాయణ,ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు,కూలేరి చంద్రయ్య,నాందేడ్ అనిల్ కుమార్,కుకునూరి దేవయ్య,గుడిసె శశి తదితరులు పాల్గొన్నారు.



# వడ్డెర ఓబన్న విగ్రహానికి భూమిపూజ

**సూర్య ముస్తాబాద్**

ముస్తాబాడ్ మండలం గూడెం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న విగ్రహానికి భూమి పూజ నిర్వహించారు. వడ్డెర సంఘం అధ్యక్షులు ఓల్లెపు రాజలింగం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వడ్డెర సంఘము జిల్లా అధ్యక్షులు సూర దేవరాజ్, జెడ్పిటిసి గుండం నరసయ్య, గ్రామ సర్పంచ్ సరిత శ్రీనివాసరావు గ్రామ ప్రజాప్రతినిదులు పాల్గొనగా వడ్డెర ఓబన్న విగ్రహానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వడ్డెర జిల్లా నాయకులు సుర దేవరాజు మాట్లాడుతూ వడ్డెర ఓ బన్న విగ్రహాలను ప్రతిష్టించుకుని ఆయన ఆశయాలను స్ఫూర్తిని ముందు తీసుకువెళ్లాలని వడ్డెర మన హక్కుల కోసం కలిసికట్టుగా ఉండి సాధించుకోవాలని,వడ్డెర లు రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో ముందుకు సాగినప్పుడే ఓబన్న ఆశయాలకు అనుగుణంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘము మండల అధ్యక్షులు కొమురయ్య, ఓల్లెపు రాజలింగం, సూర రమేష్, శివరాత్రి ఎల్లయ్య, గండికోట రాజు, కొమెరే దేవేందర్, కుడుదల అంజయ్య, గోగుల రమేష్, ఎంపీటీసీ శ్రీధర్, మాజీ ఎఎంసి చైర్మన్ అంజన్ రావు, బొంపల్లి సురేందర్ రావు, గంభీరావుపేట బాలమల్లు, వడ్డెర కుల బాంధవులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బోర్ మోటర్, మినీ వాటర్ ట్యాంక్‌కు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామంలో ఎంపిటిసి నిధులను నుండి బోరు మోటార్, మినీ వాటర్ ట్యాంక్ మంజూరు కాగా బోర్ వేల్,మినీ వాటర్ ట్యాంక్ కు భూమి పూజ చేసిన సిరిసిల్ల కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం దగ్గర బోరును సముద్రాల సైదయ్యా ఇంటి దగ్గర మినీ వాటర్ ట్యాంక్ కేటాయించిన ఎంపీటీసీ రాము కు కృతజ్ఞతలు తెలిపిన ముదిరాజ్ సంఘ సభ్యులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బైరినేని రాము, జెడ్పీటీసీ పుర్మని మంజుల లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు టోనీ, జిల్లా నాయకులు వైద్య శివ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న చెంత నేటి నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

## -ఐదు రోజులు ప్రత్యేక కార్యక్రమాలు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వాగ్గేయ కళాకారుడు శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలు మంగళవారం నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవములలో సుప్రసిద్ధ కళాకారులచే శాస్త్రీయ, సంగీత, జంత్రవాద్య, సోలో, హరికథ, నృత్య, నాటక, ఉపన్యాస, సాంస్కృతిక కార్యక్రములు చేపట్టనున్నారు. ఆరాధన ఉత్సవాల కోసం ఆలయ పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నారు. రాజన్న ఆలయంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు గత 70 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు.

# జాతర పనుల పరిశీలన

**సూర్య వేములవాడ**



రాజన్న ఆలయంలో చేపడుతున్న మహాశివరాత్రి జాతర మరియు సమ్మక్క సారలమ్మ జాతర పనులను రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ పి. గౌతమి పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలన్నారు. విషయాలపై అధికారులతో చర్చించి ముఖ్యమైన ప్రదేశాలను పర్యవేక్షించారు. పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఆర్డీఓ మధుసూధన్, ఎంఆర్ఓ మహేష్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, ఆలయ సహాయక కార్యనిర్వహణాధికారి జయకుమారి, ఆలయ ఈఈ రాజేష్, డిఈఈ రఘునందన్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మల్లాపూర్ రేగులపల్లి గ్రామ నాయకులు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం మల్లాపూర్ లో మెయిన్ డ్రైనేజీ నీరు ఊరూ చివర రైతు పొలం లోకి వెళ్లి రైతుకు పొలం పండటం లేదు పంట నష్టం జరుగుతుంది. ఇల్లందుల పర్శరాములు ఇంటి నుంచి వాగులో వరకు డ్రైనేజీ కడితే బాగుంటుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రం అందజేశారు. రేగులపల్లి గ్రామం లో రామ్ రెడ్డి ఇంటి వద్ద నుండి చెరువు కట్ట వరకు వెళ్ళే మార్గం సీసీ రోడ్ మంజూరు చేయాలని కోరారు. 8వ వార్డు సభ్యులు మాధవి రమేష్ ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వేసిరెడ్డి మాధవరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఐల శివరామ్ ,ఇల్లదుల మల్లయ్య, దాసరి బాబు ఐల రాము కిషన్,అందేకి సాయి,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి

**- రూ 50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సోమ వారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామంలో రూ 5 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టే గ్రామ పంచాయితీ ప్రహరీ గోడ,రూ 25 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టే పశు వైద్య ఆసుపత్రి, రూ 20 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టే హెల్త్ సబ్ సెంటర్ ల పలు అభివృద్ధి పనులకు స్థానిక సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్ కోరిక మేరకు



గ్రామంలో అభివృద్ధి కోసం సుమారు రూ 60 లక్షల నిధులను మంజూరు చేశానన్నారు.గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని గ్రామల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. రైతుల సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తామని అదేవిధంగా యాసంగిలో వడ్ల కటింగ్ లేకుండా ధాన్యం కాంటాలు వేసే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి కాలువల్లో పూడిక తొలగించి సాగునీటిని అందించడానికి కృషి చేస్తున్నానన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావును సర్పంచ్ ఓరుగంటి కొండయ్య గౌడ్ తో పాటు, గౌడ కులస్తులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాదయాత్ర చేసిన సందర్భంలో రాతుపల్లి పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నా మని అదేవిధంగా ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. అడగగానే గ్రామ అభివృద్ధి కోసం గెలిచిన రెండు నెలలకే రూ 60 లక్షల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్ గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పశు వైద్యులు సురేష్, సునీతలు ఎమ్మెల్యే విజయ రమణారావు శాలువాలతో



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్, ఎంపీటీసీ లి బొలమల్ల కౌసల్య శంకర్, రావి సదానందం, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, తాహాసిల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంపీ ఓ గోవర్ధన్, డాక్టర్ శ్రీనివాస్, పశు వైద్యాధికారులు గండు సురేష్,ఏ ఈ జగదీష్, సూపరిండెంట్ పోలు సురేష్, ఉప సర్పంచ్ అల్లంల మహేష్, నాయకులు ఎండి మునీర్, తులా మనోహర్ రావు, ఎండి సజ్జు, ఎండి ఖలీముద్దీన్,మాదాసి సతీష్ , మంద వెంకన్న, శ్రీపతి మొగిలయ్య గౌడ్, రామిడి తిరుపతిరెడ్డి, మొగిలి సదానందం, ఆరెల్లి రమేష్, గాజుల మోహన్, గీస రాజు, రానవేన క్రాంతి, వార్డు సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ విధి

**- ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కార మార్గం చూపాలి**
**- ప్రజావాణి ఫిర్యాదులు :46 - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజా సమస్యలను పరిష్కరించడమే ఉద్యోగులు తమ ప్రథమ విధిగా భావించి ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమా నికి మొత్తం 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి

**- మేడారం తరహా వైభవంగా జాతరను నిర్వహించుకుందాం**
**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**సూర్య-గోదావరిఖని:**

ఫిబ్రవరి మాసంలో ఇక్కడే గోదావరి నది ఒడ్డున జరగబోయే సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతర ఏర్పాట్లను ఆయా విభాగాల అధికారులు సమన్వయం తో పకడ్బందీగా చేపట్టాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం స్థానిక గోదావరి పుష్కర ఘాట్ వద్ద జాతర స్థలాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు చేపట్టాల్సిన పనులకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. ముందుగా జాతర పరిసరాలలో ఓబి మట్టి నింపి ఎగుడు దిగుడు లేకుండా సింగరేణి సంస్థ సరి చేయాలని సూచించారు. ఆ తరువాత వాణిజ్య దుకాణాలు, పోలీస్ కంట్రోల్ రూమ్స్, వార్ రూమ్స్, మెడికల్ రూమ్, మీడియా రూమ్, ఎంట్రీ ఎగ్జిట్ తదితర వాటిని పొందు పరిచి లే అవుట్ తయారు చేయాలని అన్నారు. లే అవుట్ ప్రకారం క్రమపద్దతిలో స్టాల్స్ ఏర్పాటు చేయించాలని, రోడ్డు వైపుకు కొట్టుకు పోయిన బోటు ను క్రేన్ సహాయంతో నది వద్దకు చేర్చి ప్రారంబించడానికి సిద్దంగా ఉంచాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. జాతర స్థలం వైపు ఉన్న శ్మశాన వాటిక గోడను సింగరేణి సంస ఎత్తు పెంచాలని అప్పటి వరకు తాత్కాలికంగా తడకలు ఏర్పాటు చేసి, నదిలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయాలని ఆదేశించారు. బుట్టలు ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఎప్పటికప్పుడు అందులో వేసేలా భక్తులకు అవగాహన కల్పించాలని అన్నారు. అమ్మవార్ల గద్దెలకు కొత్త టైల్స్ వేయడంతో పాటు లోపలి ప్రాంగణం మొత్తం కూడా ప్రత్యేకమైన రాయి వేసి నున్నగా చేయించాలని సూచించారు. జాతరలో సింగరేణి, ఎన్టీపిసి సంస్థలు తమ సిబ్బందితో పాటు అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని, వాహనాలను ఏర్పాటు చేయాలని, లైటింగ్ ఏర్పాట్లు సింగరేణి, ఎన్ పిడిసిఎల్ చూసుకోవాలని అన్నారు. మేడారం తరహాలో ఇక్కడ కూడా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టి సమ్మక్క-సారలమ్మ జాతర కు వైభవం తీసుకురావడంతో పాటు సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి సింగరేణి సంస్థ చొరవ తీసుకోవాలని కోరారు. మేడారం తరహా వైభవంగా జాతరను నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు ధాతు శ్రీనివాస్, మహంకాళి స్వామి, ముస్తఫా, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్, సింగరేణి జిఎం చింతల శ్రీనివాస్, ఎన్టీపిసి అధికారి సూర్య నారాయణ , ఆర్ఎఫ్ సిఎల్ అధికారి వంశీ కృష్ణ , సిఐ లు ప్రమోద్ రావు, ఎన్.ప్రసాద రావు, టాన్స్-కో ఎడిఇ శ్రీనివాస్, దేవాదాయ శాఖ అధికారులు సుజాతా రెడ్డి, కాంతా రెడ్డి తదితరులు ఉన్నారు.

# దశలవారిగా అభివృద్ధికి కృషి చేస్తా

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**

దశలవారీగా అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తానని ప్రభుత్వ విప్ వేములవాడ, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో పల్లె దవాఖానతో పాటు, సీసీ రోడ్ల నిర్మాణం కోసం భూమి పూజ పనులను జడ్పీ చైర్ పర్సన్ అరుణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పల్లె దవాఖానాల ద్వారా పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజలకు అనారోగ్య సమస్యలు ఉంటే దూర ప్రాంతాలకు వెళ్ళకుండా అందుబాటులోనే పల్లెల ద్వారా చికిత్స జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షే మం ఒకవైపు అభివృద్ధిని మరోవైపు కొనసాగిస్తుందని అన్నారు. అభివృద్ధిని కొనసాగిస్తూ మన ప్రాంతాన్ని రంగంలో అగ్రగామిగా ఉండడానికి కృషి చేస్తానన్నారు.. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా చేస్తామన్నారు. అందులో భాగంగా గెలిచిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు వంటి జరిగాయని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచాలని



రవాణా శాఖ మంత్రిని కోరగా 9 బస్సులను మంజూరు చేశారని అన్నారు. త్వరలోనే మిగతా హామీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవు

**- మానకొండూరు శాసనసభ్యులు: డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య - మానకొండూర్ :**

విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముద్దసాని సులోచన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు హాజరై వారి నివేదికను సభ్యులకు తెలియజేశారు. అన్నారం గ్రామ చెరువు 831 సర్వే నెంబర్ లో ఓ రైతు చెరువు శిఖమును కబ్జా చేసి వేసాం చేస్తున్నాడని అన్నారం సర్పంచ్ బొట్ల కిషన్ సభ దృష్టికి తీసుకువచ్చారు. 412 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన భూమిని కొందరు కబ్జా చేశారన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ భూమిని సర్వే చేపించి వెంటనే చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ రాజుకు ఆదేశాలు జారీ చేశారు. చెంజర్ల నుండి కొండపల్కల వరకు డబల్ రోడ్డు మంజూరుకు కృషి చేయాలని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు నల్ల వంశీధర్ రెడ్డి ఎమ్మెల్యేను కోరారు. ప్రతి గ్రామంలో కరెంటు స్తంభాల సమస్య ఉందని దాన్ని వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. గట్టుదుద్దేనపల్లిలో జాతీయ రహదారి భూములు కోల్పోయిన వారికి అదనపు నష్టపరిహారం అందించాలని గట్టుదుద్దేనపల్లి సర్పంచ్ దేవ సతీష్ రెడ్డి కోరారు. అనంతరం పదవీకాలం ముగియనున్న ఆయా గ్రామ సర్పంచులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేపర్ల పైన చూపించినా నిధులు లేవని ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ప్రజా ప్రతినిధులకు ఏ సమస్యలు వచ్చినా పార్టీలకు



అతీతంగా తన సహాయ సహకారాలు అందిస్తా నన్నారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు త్వరలోనే చెల్లించే విధంగా కృషి చేస్తానని సర్పంచులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రాజు, ఎంపీడీవో రాజేశ్వరరావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్ల వంశీధర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గోపు రవీందర్ రెడ్డి. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జంతు సంరక్షణ కోసం జిల్లాలో బృందాన్ని ఏర్పాటు చేయాలి

**- జంతు హింసకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జంతువులను సంరక్షిస్తూ వాటి మనుగడకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలో బృందాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జంతు సంక్షేమ పక్షోత్సవాలాలో భాగంగా జిల్లా పశు వైద్య శాఖ, ఎస్పిసిఎ, జిల్లా జంతుహింస నివారణ సంఘం అధికారులతో నిర్వహించిన సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువులు వాటీ జీవన గమనాన్ని స్వేచ్ఛయుతంగా నిర్వహించుకోవడానికి అవసరమైన వాతావ రణాన్ని కల్పించడానికి జిల్లాలోని పోలీస్, అటవీ, వెటర్నరి, మార్కెటింగ్, వ్యవసాయ మొదలగు శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. జంతు నిర్వాహకులు పశు వైద్య డాక్టర్లను సంప్రదించకుండా, డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా జంతువులకు నిర్వాహకులు మందులను ఇవ్వకుండా చూడాలని, ఆ విధంగా ఎక్కడైన గుర్తించినట్లయితే అమ్మిన వారిపై



మరియు జంతువులకు ఆ మందులను ఇచ్చే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా జంతువులు, పక్షుల ఎగుమతి, దిగుమతి చేయడం, అమ్మడం మొదలైనవి చేసే వారిపై దృష్టి సారించాలని, జంతు రవాణాలో కనీస నిబంధనలను పాటించకపోవడం ద్వారా జంతు హింసకు పాల్పడకుండా చట్టం, శిక్షలను గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి మూడు రోజులకు ఒక సారి జంతు కబేళాలను అధికారులు పరిశీలించాలని, చెక్ పోస్టులను ఏర్పాటు చేసి జంతురవాణాను పటిష్టంగా పర్యవేక్షించాలని, నిబంధలను అతిక్రమించే వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని పేర్కోనారు.జంతు సంక్షేమంతో పాటు, జంతువుల నగరాలలో విచ్చలవిడిగా తిరిగే వీధి కుక్కల నియంత్రణకు, వాటికి గర్భనిరోధక శస్త్ర చికిత్సలు నిర్వహించాలని సూచించారు.. పౌల్ట్రీ ఫారాల ద్వారా వ్యాధులు సంక్రమించకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. నగరంలోని ప్రైవేట్ వెటర్నరీ హాస్పిటల్స్ వారు ఎస్ పి సి ఎ( సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ అగెనెస్ట్ ఎనిమల్స్) తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.నరేందర్ జంతువుల చట్టాలు, హక్కులు గురించి వివరించారు.అంతకుముందు జంతువుల సంక్షేమానికి సంబంధించిన పోస్టర్, కరపత్రాన్ని అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ పవన్ కుమార్ , జిల్లా పశు వైద్యమరియు పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బి నరేందర్, డిఎంఓ పద్మావతి, డి పి ఆర్ ఓ అబ్దుల్ కలీం, పోలీస్, అటవీ, పంచాయతి రాజ్, రవాణాశాఖ అధికారులు, జిల్లాపశు వైద్య, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు జయరాంమోహన్, పి. సరిత, మరియు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ,విజయందర్, పశు వైద్యాధికారులు, పాల్గొన్నారు.

## జాన గోపి కి "డా. బిఆర్అంబేద్కర్" నేషనల్ అవార్డ్.

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం కిష్టం పేట్ గ్రామానికి చెందిన ప్రముఖ దళిత ఉద్యమ కారుడు, తెలంగాణా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ వార్డ్ మెంబర్స్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు,అంబెద్కర్ సంఘము సీనియర్ నాయకులు,మాల మహానాడు జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాన గోపి "డా.బి ఆర్ అంబేద్కర్" నేషనల్ అవార్డ్ - 2024కు ఎంపికయ్యారు. ఉద్యమ కారుడి సేవలను, ఉద్యమాలను, వాటి ఫలితాలను బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ ఆప్ ఇండియా గుర్తించి, ఎంపిక పత్రాన్ని జారీ చేసింది. సోమవారం హైదరబాద్ లోని జాతీయ కార్యాలయంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో అవార్డ్ సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ అయిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ గారి చేతుల మీదుగా "డా.బి ఆర్ అంబెద్కర్" నేషనల్ అవార్డ్ కు ఎంపికైన పత్రాన్ని జాన గోపి కి అందజేసి అభినందించారు.ఫిబ్రవరి 11న ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా "డా. బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డ్" ను జాన గోపి కి అందజేయనున్నట్లు నల్లా రాధాకృష్ణ ఒక ప్రకటనలో వెల్లడించారు.అవార్డ్ సెలక్షన్ కమిటీ మెంబర్ తాల్లపెల్లి సురేందర్ గౌడ్ తో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ సూచనలతో జానా గోపి గారి ఉద్యమ సేవలను, వాటి ఫలితాలను పరిశీలించిన అనంతరం అవార్డ్ కు ఎంపిక చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్, రాష్ట్ర కో - ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ బకాయిలు చెల్లించని రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు

**- అదనపు కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య జగిత్యాల**



జిల్లాలో సి ఎం ఆర్ బకాయిలు ఉన్న రైస్ మిల్లర్లు ఈ నెల 31 లోగా చెల్లించాలని లేకపోతే క్రిమినల్ కేసులు పెడతామని జగిత్యాల అదనపు కలెక్టర్ బి ఎస్ లత హెచ్చరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం 20 రా, 4 బాయిల్డ్ రైస్ మిల్లుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడువులోగా సి ఎం ఆర్ చెల్లించని రైస్ మిల్లుల ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందన్నారు. ఎఫ్ సి ఐ అధికారులు దిగుమతి అయ్యే రైస్ నిలువ చేయడానికి అవసరం అయ్యే స్థలాన్ని సిద్ధం చేసి ఉంచాలన్నారు. సివిల్ సప్లై అధికారులు రెండు రోజుల్లో సి ఎం ఆర్ బకాయి పడ్డ రైస్ మిల్లుల నుండి రికవరీ చేయాలన్నారు. ఈ సమావేశంలో డి ఎస్ వో వెంకటేశ్వర్ రావు, సివిల్ సప్లై డి ఎం హతీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్రికులకు ఘన సన్మానం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన గుండేటి మాధవ్, నల్లూరి వరుణ్ అను యువకులు శ్రీ అయోధ్య శ్రీ బాల రాముని దర్శనార్థం జనవరి 14 నాడు సైకిల్ యాత్ర చేపట్టగా, శ్రీ బాల రాముడిని అయోధ్యను సందర్శించి దర్శనం చేసుకుని సోమవారం రాయికల్ పట్టణానికి చేరుకున్నారు. కాగా ఇరువురికి పట్టణ హిందూ ధర్మ వాదులు లింగ శ్రీనివాస్,సామల సతీష్ లు ఘనంగా సన్మానించారు. గత 500సంవత్సరాల హిందువుల పోరాటం అయోధ్య ఆలయ ప్రతిష్టతో హిందువుల అందరి ఆకాంక్ష నెరవేరింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, జాతీయ వాది ఎనుగందుల రమేష్,అర్ ఎస్ ఎస్ గో ప్రచార ప్రముఖ్ గన్నవరం గంగాధర్,ధర్మా జాగరణ సమితి మండల విభాగ్ తిరుకోవేల సురేందర్, పల్లికోండ నరేష్, చింత శివకుమార్, చంద సురేష్ పాల్గొన్నారు

## గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం శుభపరిణామం.

**- ఘనంగా శ్రీ యశోద ఆసుపత్రి నాలుగో వ వార్షికోత్సవం**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని శ్రీ యశోద ఆసుపత్రి నాలుగోవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో ప్రత్యేక పూజలు నిర్వహించి,పురపాలక సంఘం చైర్మన్ మోర హనుమాన్లు చేతుల మీదుగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి సందర్భంగా వారు మున్సిపల్ చైర్మన్ హనుమాన్లు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రి లకు దీటుగా గ్రామీణ ప్రజలకు చికిత్స అందిస్తు,నిత్యం వైద్యులను అందుబాటులో ఉంచుతూ, తక్కువ ఫీజులతో ఆసుపత్రి నడుపుతున్న తీరు అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,మహేష్ గౌడ్, హాస్పి టల్ మేనేజ్మెంట్ అదీ ముల్క ప్రభాకర్,మహేష్ సంతోష్,వైద్యులు డాక్టర్లు ప్రశాంత్,సుష్మా రెడ్డి, వాణి,మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ మహేందర్ బాబు, సోయల్,ఆర్ ఎంపి,పి.ఎంపి ప్రెసిడంట్ చేగంటి శేఖర్,సెక్రటరీ సందీప్, వివిధ గ్రామాల ఆర్.ఎం.పి పిఎంపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్. కృష్ణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా అర్.కృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇటీవల జరిగిన బదిలీ లలో భాగంగా లక్షట్ పేట్ లో సిఐ గా విధులు నిర్వహిస్తున్న అర్.కృష్ణ ను పెద్దపల్లి బదిలీ చేయగా ఇక్కడ సిఐ గా విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్ ను ఐజి కార్యాలయానికి బదిలీ చేశారు. సోమవారం సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న సిఐ కృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

**సూర్య వీర్నపల్లి**



బాబాయ్ చెరువు తండ గ్రామం వీర్నపల్లి మండలం పరిధిలో నుండి జడ్పీ నిధులనుండి ఎమ్మెల్యే కేటీఆర్ సూచన మేరకు గ్రామస్తుల విన్నపం మేరకు బోరు బావి వేయడం జరిగింది. అలాగే వీర్నపల్లి కేజీబీవీ స్కూల్ పరిధిలో స్కూల్ పిల్లల విన్నపం మేరకు వెలుతురు కోసం హైమాక్స్ లైట్లు పెట్టడం జరిగింది%ఎ% జడ్పీ కో ఆప్షన్ చాంద్ పాషా నిధులు నుంది రెండు పనులు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దినకర్ సెస్ డైరెక్టర్ మల్లేశం , బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ నాయుక్ , సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎడ్ల సాగర్, ఎంపీటీసీ అరుణ్ కుమార్ తొ ప్రారంభించడం జరిగిం.ది జడ్పి కోఆప్షన్ చాంద్ పాషా మాట్లాడుతూ గతంలో ఇచ్చిన మాట ప్రకారం పనులు మంజూరు చేయడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రవి ఉప సర్పంచ్ రవి రాములు నాయక్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ నాయక్ , సంతోష్ నాయక్, తిరుపతి నాయక్ కేజీబీవీ ఎస్ ఓ నీలిమ స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 15 వ ఆర్థిక సంఘం నిధులు పై సమీక్ష

**సూర్య చొప్పదండి**



మండల ప్రజా పరిశత్ కార్యాలయంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ హాల్లో ఎంపీపీ చిలుక రవీందర్ అధ్యక్షతన 15 వ ఆర్థిక సంఘము నిధుల ద్వార 2024 -25 అర్థిక సంవత్సరములో చేపట్టే పనుల సమీక్షించారు. ఈ నిధుల పై చర్చించి ప్రణాళిక తయారు చేసుకొవడం, తీర్మాణము చేయడం, పనుల వివరముల తో సహా బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ఆక్షన్ ప్లాన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, ఎం పి ఓ రాజ్ గోపాల్ రెడ్డి, ఎం ఈ ఓ వేణు కుమార్, సూపరింటెండెంట్ శ్రావణ్ కుమార్ రావు, ఎంపీటీసీ సభ్యులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి , కుకట్ల తిరుపతి, గోపు మంగ నరేందర్ రెడ్డి,గొల్ల సునంద గట్టయ్య , కట్టేకోల తార లక్ష్మణ్ , మండల స్థాయి అధికారులు,ఏ ఈ పీ అర్ విజయసారధి, అర్ డబ్లు ఎస్ ఏ ఈ సంధ్య, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రమాదేవ, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నీ వీడిన మున్సిపల్ మాజీ చైర్మన్

**సూర్య కోరుట్ల టౌన్**



కాంగ్రెస్ పార్టీలో చేరిన శీలం నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కోరుట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లా డుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన 6హామీలలో 2హామీలను నెరవేర్చారన్నారు. మిగితా హామీలను సైతం త్వరలో నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, ధర్మపురి దేవస్థాన మాజీ అధ్యక్షుడు జువ్వాడి కృష్ణారావు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కొంతం రాజం, కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం, నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, నేమూరి భూమయ్య, వీరబత్తిని దశరథం, అయిండ్ల గణేష్, సత్యనారాయణ, మహిపాల్, మచ్చ కవిత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా, కాంగ్రెస్ లో చేరికలు

**సూర్య ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలములోని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్ లు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. ప్రతి కార్యకర్త నుండి మొదలుకొని జెడ్పీటీసీ వరకు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ లో చేరడం, బిఆర్ ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నియోజక వర్గంలో చేసింది ఏమీ లేదని, సర్పంచ్ ల బిల్లుల పై స్పందించని కేటీఆర్ ఇక మాకు ఏమీ చేయలేదని, ఇక ఏమీ చేయదు అని దాదాపు గా వెయ్యి మందికి పైగా పార్టీ లో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.



# జీవన్ రెడ్డి రాజకీయ కక్షపూరిత వైఖరి మానుకోవాలి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వయసు మీద పడి రాజకీయ కక్ష పూరిత వైఖరి అవలంబించడం వారి స్తాయికి సరికాదు అని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా బిఅర్ఎస్ పార్టీ ఆఫీస్, తెలంగాణ భవన్ లో సోమవారం జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబితాపూర్ సర్పంచ్, హబ్సిపూర్ సర్పంచ్ ,జెడ్పీ ఛైర్మెన్ కుటుంబ సభ్యులు, బిఅర్ఎస్ పార్టీ అనుబంధ నాయకులపై విజిలెన్స్ కమిటీ, జిల్లా అధికారులకు హుకుం జారీ చేయటం భాధాకరం అన్నారు. బిఆర్ఎస్ ప్రబుత్వం లో కాంగ్రెస్ సర్పంచులు ఉన్న చోట్ల సైతం మేము అభివృద్ధికి సహకరించాము అన్నారు. బెల్ట్ షాప్ లు,మద్యం పాలసీ పై అనునిత్యం గతంలో విమర్శించిన జీవన్ రెడ్డి 60 రోజుల్లో ఎన్ని బెల్టు షాప్ లు మూసివేయించారో చెప్పాలి అని ప్రశ్నించారు. 420 హామీలు ఇచ్చి 6 గ్యారంటీ ల పైనే మాట్లాడుతున్నారు అని విమర్శించారు. అన్ని హామీలు అమలు చేస్తారా చేయరా చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు రుణ మాఫీ 2 లక్షలు ఎప్పుడు చేస్తారో చెప్పాలని



అన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నేడు రోజుకు 6వేల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు అవుతుంది, ఎస్సారెస్పీ నీరు జగిత్యాల నియోజకవర్గ చిట్ట చివరి భూములకు, ఒక్క ఎకరం ఎండకుండా ఇవ్వాలి అన్నారు. గత ప్రభుత్వం లో రైతులకి పంట సాగు కి నీళ్ళు ఎలా వచ్చాయి, ఇప్పుడు ఎందుకు రావడం లేదని, మేడిగడ్డ పిల్లర్ ను ఎందుకు రిపేర్ చేస్తలేరు, భారీ వర్షాలు వరదల నేపద్యం లో పిల్లర్ దెబ్బతిన్నది అని తెలిపారు. రాహుల్ గాంధీ అన్ని పంటలకు 500 బోనస్ ఇస్తామని చెప్పారు.ఎప్పటి నుండి అమలు చేస్తారో చెప్పాలన్నారు. పసుపుకు 15,000 మద్దతు ధర ఇస్తామని అన్నారు.పసల్ భీమా యోజన పథకం ఏమైంది అని ప్రశ్నించారు. రాజకీయాలు అభివృద్ధి సంక్షేమం లో చూపించాలి కానీ తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెట్టె ప్రయత్నం చేయటం తగదు అని హితవు పలికారు. గతం లో ఎంపీ ఎన్నికల్లో సైతం ఇదే సర్పంచ్ వారి అనుచరులపై ఎస్సీ,ఎస్టీ కేసు పెట్టారని ఈసందర్భంగా గుర్తు చేశారు. జెడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ జగిత్యాల మాజీ మునిసిపల్ చైర్మెన్ విజయలక్ష్మి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని విమర్శించడం హాస్యాస్పదం అని అన్నారు. ఉచిత బస్ వల్ల తగినంత బస్ లు లేక సీట్లు దొరకక మహిళలు ఇబ్బందులకు గురి అవుతున్నారని కేటిఆర్ మాట్లాడారు. ఉచిత బస్ వల్ల ఆటో కార్మికుల ఉపాధికోల్పోయారు, అన్నీ గ్రామాలకు బస్ లు నడపడం వల్ల మహిళలు సౌకర్యం గా ఉంటుంది అని పేర్కొన్నారు. బస్ లు సరైన సమయం లో రాక ,స్టాప్ ల వద్ద ఆపకుండా వెళ్ళడం వల్ల మహిళల రక్షణకు ,భద్రతకు ఇబ్బందిగా మారిందని అన్నారు. ప్రతి పక్షాలు 6 గ్యారంటీల ను టార్గెట్ చేయాలి గాని ప్రతిపక్షాలని కాదు అని హితవు పలికారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, సర్పంచ్ రాజేశ్వర రెడ్డి,నాయకులు అంకం సతీష్, అంకతి మల్లయ్య,వీరబత్తిని శ్రీనివాస్, సుమన్ రావు,పట్టణ యూత్ అధ్యక్షులు కత్రోజ్ గిరి,శరత్ రావు,రాజు ఏనుగుల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ అతిక్రమించిన ఐదుగురికి జరిమానా..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం అసెంబ్లీ ఎన్నికల్లో శాంతి భద్రతలు అదుపులో ఉండడానికి బెల్ట్ షాపు నడుపుతున్న నిర్వాహకులు వివిధ గ్రామాల ముగ్గురు వ్యక్తులు. అదేవిధంగా భూముల విషయంలో గొడవలు పడుతున్నా ఇద్దరిని తాసిల్దార్ ముందు బైండోవర్ చేయగా వారు బైండోఓర్ అతిక్రమించిన వారికి 50 వేల చొప్పున మొత్తం ఐదుగురికి వ్యక్తులకు రెండు లక్షల 50 వేల రూపాయల జరిమానా విధించారు.ఏడు రోజుల్లో జరిమాన కట్టని యెడల రిమాండ్ చేసి జైలుకు తరలించడం జరుగుతుందని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.చట్ట వ్యతిరేక కార్య కాలపాలకు చట్టరీత్య చర్య లకు తీసుకుంటామని తెలిపారు.



## ఓటుహక్కు వజ్రాయుధంలాంటిది

**బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని, 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలని, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు ప్రజా సమస్యలపై పోరాడే, నిత్యం ప్రజల్లో ఉండే విద్యావంతుడైన, కుల,మత భేదం లేకుండా ప్రజల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంటు లో గళమెత్తే నాయకుడికి ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్ అన్నారు.సోమవారం కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు ఓటరు నమోదుతో పాటు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ద్యావ మధుసూదన్ రెడ్డి, సత్తినేని శ్రీనివాస్, గవ్వ వంశీధర్ రెడ్డి, బండ వేణు, శాయికృష్ణ, ప్రదీప్, శ్రావణ్, తరుణ్, యశ్వంత్, ఓంకార్,స్వామి,పర్శరాం, సందీప్, వేణు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం, బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**

ఇటీవల మృతి చెందిన దుకిరే రాజు కుటుంబానికి సోమవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ 5 వేల రూపాయలు, 25 కిలోల బియ్యం మానవత దృక్పథంతో పిల్లలకు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంపుల గట్టయ్య, నల్ల కొండల్ రెడ్డి, జడల శ్రీకాంత్, మోహన్ రెడ్డి తిరుపతి తదితరులు ఉన్నారు.

## ఎస్సీ 57 ఉప కులాలను ఆదుకోవాలి

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రంలోని ఎస్సీ 57 ఉప కులాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఎస్సీ 57 ఉప కులాల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సిరిపాటి వేణు కోరారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉప కులాలు 22 లక్షల జనాభా ఉందని, తమకు ప్రభుత్వంకు పలు రాయితీలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఎస్సీ ఉపకులాలకు 40 శాతం కేటాయించాలన్నారు. గతంలో అమలు చేసిన దళిత బంధు పథకంలో ఎస్సీ ఉప కులాలకు ప్రత్యేక కోట కేటాయించి 40శాతం అందించాలన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఎస్సీ ఉప కులాల సంఘానికి ప్రత్యేక కమ్యూనిటీ హాల్ కు స్థలం, భవన నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి వీలైనంత త్వరగా నిర్మించాలని ఆయన కోరారు.

## పీసీసీ కార్యదర్శిని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య, చొప్పదండి**

రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర పిసిసి కార్యదర్శి సత్తు మల్లేశంను సోమవారం పరామర్శించారు. మల్లేశం తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో వారి స్వగ్రామం కొలిమికుంటకు వచ్చి పరామర్శించారు. ఈ సందర్బంగా మల్లేశం తండ్రి నర్సయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కౌన్సిలర్ కొట్టే అశోక్,పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, మునిగాల చందు,ముద్దసాని రంగన్న, మునగాల సుధాకర్ గౌడ్,నిజానపురం చందు, పెద్ది రాజేందర్,మావరపు రాములు, బొడిగ తిరుపతి,సత్తు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో వ్యక్తి అరెస్టు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన మల్లమ్మకు చెందిన 5 గుంటల భూమిలోకి నల్లవేణి తిరుపతి అన్యాయంగా ప్రవేశించి న్యాయస్థానం ఇంజక్షన్ ఉత్తర్వులను ఉల్లంఘించి, నిర్మాణ గోడకు ఉన్న డోర్ ఫ్రేమ్ను తొలగించి, కాంట్రాక్టర్ను కులం పేరుతో దుర్భాషలాడతంతో నల్లవేణి తిరుపతి సీఆర్ నెం: 6/24 యు/ఎస్ 447, 427, 290, 506 ఐపిసి మరియు 3(1)(ఆర్)(ఎస్) ఆఫ్ ఎస్సి, ఎస్టీ ఆక్ట్ ఆఫ్ ప్రకారం అరెస్టు చేయడం జరిగిందని ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు. నిందితుడిని కోర్టు ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ జ్యూడీషియల్ కస్టడీ నిమిత్తం కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారని ఎస్ఐ తెలిపారు.



## సమ్మక్క సారక్క జాతర పనులు ప్రారంభం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ లో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పురస్కరించుకొని జాతరకు చేపట్టవలసిన పనులను ప్రారంభించారు వచ్చే భక్తులకు దర్శనం కల్పించడం తాగునీరు విద్యుత్ రహదారి ఇతర సౌకర్యాలు కల్పించడానికి పనులు ప్రారంభించారు అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి పూజలు జరిపారు ఇందులో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ,స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేష్ గ,శానిటేషన్ ఇన్స్పెక్టర్ బోల్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్ గా ఎంపికైన మార్త శిల్ప

**సూర్య చందుర్తి**



నిన్నటి రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్ నర్స్ నియామకఫలితాలలో చందుర్తి మండల కేంద్రానికి చెందిన మార్త శిల్ప ఎంపిక అయినది శిల్ప ఎంపిక పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు ఈ సందర్భంగా శిల్ప మాట్లాడుతూ నర్సుగా ఎంపీ కావడం చాలా సంతోషంగా ఉందని ప్రజలకు సేవ చేయడము చాలా ఆనందంగా ఉంటుందని అన్నారు.



## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీలో రన్నర్ గా నిలిచిన రాయికల్ కెమెరా క్లబ్

**సూర్య,రాయికల్**

కథలాపూర్ కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగిత్యాల జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో 12 మండలాలు పాల్గొనగా అందులోఅద్భుతమైన ఆట ప్రదర్శించి ఫైనల్ చేరి రాయికల్ కెమెరా క్లబ్ రన్నర్ గా విజయం సాధించారు.రాయికల్ కెమెరా క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్,సభ్యులు సురేష్,సతీష్,మహేష్,బలరాం,సురేష్,రవి ,శ్రీకాంత్,నరేష్ మరియు ఇతర ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.



## బిజెపి కటౌట్లు, ఫ్లెక్సీలు ధ్వంసం చేసిన వారిపై ఫిర్యాదు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ అయోధ్య రాముడితో కూడిన భారీ కటౌట్లను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ కరీంనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొత్తపల్లి ప్రాంతంలో అయోధ్య రాముడి కటౌట్ , కార్యకర్తల సమ్మేళన ఫ్లెక్సీలను ఎంపీ బండి సంజయ్ కుమార్ ఏర్పాటు చేస్తే, కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతోకొంతమంది వ్యక్తులు కుట్ర పూరితంగా కటౌట్లు ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని, వారిని గుర్తించి చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# బొగ్గు గని ప్రమాదంలో గాయపడ్డ సమ్మిరెడ్డి చికిత్స పొందుతూ మృతి

**- మృతుడి కుమారుడికి ఫోర్ మెన్ ట్రైనీ ఉద్యోగం - ఇది సింగరేణి చరిత్రలో ప్రథమం - ఫలించిన కార్మిక సంఘాల చర్చలు**

**సూర్య-గోదావరిఖని:** ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన జిడికె-2ఏ బొగ్గు గనిలో మైనింగ్ సర్దార్ గా పనిచేస్తున్న మందాడి సమ్మిరెడ్డి ఇటీవల టబ్బులు ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడి.. హైదరాబాద్ లో మృత్యువుతో పోరాడి దురదృష్టవశాత్తు ఆదివారం మృతి చెందారు. దీంతో ఆగ్రహించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు సమ్మిరెడ్డి మృతికి సింగరేణి అధికారులు పూర్తి బాధ్యత వహించాలంటూ ఆందోళనకు దిగారు. అంతేకాకుండా చెందిన కార్మికుని కుమారునికి సముచిత ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేయగా ఫోర్ మెన్ ట్రైనీ ఉద్యోగం ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించింది. సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా యాజమాన్యం మృతి చెందిన కార్మికుని డిపెండెంట్ కు సముచిత ఉద్యోగ అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నది. గతంలో సింగరేణిలో జరిగిన గని ప్రమాదాలలో గాని, మెడికల్ అండ్ ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు గాని కేవలం బదిలీ వర్కర్ గా మాత్రమే ఉద్యోగం ఇచ్చేవారు. ఇదిలా ఉండగా సమ్మిరెడ్డి మృతదేహంను సోమవారం ఉదయం గోదావరిఖని పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చిన అనంతరం గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆధ్వర్యంలో ఆ యూనియన్ నాయకులు, కార్మికులు ఆస్పత్రికి చేరుకొని మృతదేహంతో ఆందోళనకు దిగారు. మిగతా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. సమ్మిరెడ్డి కుటుంబానికి న్యాయం జరగాలంటూ డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం అయిన ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఫోన్ ద్వారా సింగరేణి సంస్థ సిఅండ్ఎండి బలరాం, ఇతర డైరెక్టర్లతో మాట్లాడి





సమ్మిరెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చర్చల అనంతరం యాజమాన్యం సమ్మిరెడ్డి కుమారుడికి ఫోర్ మెన్ ట్రైన్ ఉద్యోగం ఇవ్వడానికి అంగీకరించింది. ఇక నష్టపరిహారం విషయంలో సంస్థ నిబంధనలు అతిక్రమించలేమని, ఆ కుటుంబానికి న్యాయపరంగా రావాల్సిన నష్టపరిహారం యధావిధిగా అందుతుందని యాజమాన్యం స్పష్టం చేసింది. దీంతో కార్మిక సంఘాల నాయకులు ఆందోళన విరమించి సంస్థ సీఅండ్ఎండి కి కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మృతిని కుటుంబ సభ్యులను ఓదార్చి, సమ్మిరెడ్డి మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళి అర్పించారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**- జేడిఎస్**



**సూర్య, హుజురాబాద్** రాష్ట్రంలో సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా గ్రామాల అభివృద్ధి పనుల కోసం సర్పంచులు అప్పులు తీసుకొచ్చి పనులు చేశారని ఆయన గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన సర్పంచుల బిల్లులను వెంటనే నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని, ఇదే బిల్లుల విషయమై రాష్ట్రంలో చాలా మంది సర్పంచులు మనస్థాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు చేసిన నిర్లక్ష్య వైఖరిని విడనాడి కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు కల్లేపల్లి జంపయ్య, సంధ్యేల వెంకన్న, మారముళ్ళ కిరణ్, తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాషలో విద్యార్థులకు పోటీలు

**సూర్య, హుజురాబాద్**



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం హుజురాబాద్ మండల పరిధిలోని 8,9 తరగతులు చదువుతున్నటువంటి విద్యార్థులకు పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలురు )లో ఆంగ్లం నందు స్పెల్ విజార్డ్ డ్రామా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో స్పెల్ విజార్డు నందు జిల్లా పరిషత్ హైస్కూల్ చెల్పూర్ విద్యార్థులు ఆంగ్లంలో డ్రామా పోటీలలో జిల్లా పరిషత్ హైస్కూల్ సింగాపూర్ విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. బహుమతులను గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హుజురాబాద్ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల విద్యాధికారి కేతిరి వెంకట నరసింహారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సమ్మిరెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ రాజిరెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు తిరుపతి, రెడ్డి పవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి లెక్చరర్లవినతి**



**సూర్య జగిత్యాల** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ - 475 ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. నూతన జిల్లాలు ఏర్పడ్డాక పలు జిల్లాలలో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారని జగిత్యాలలో ఏర్పాటు ఏర్పాటు చేయకపోవడంతో మూల్యాంకన విధులు నిర్వహించే అధ్యాపకులు కరీంనగర్ కు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతో పాటు, ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన వసతులు ఉన్నాయని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. ఇంటర్ బోర్డు కమిషనర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి, స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధ్యాపకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, కోశాధికారి సిహెచ్ .జైపాల్ రెడ్డి, స్టేట్ కౌన్సిలర్ కే.శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు బి.శ్రీహరి, మహిళా కార్యదర్శి ఎం.శ్రీలత, అధ్యాపకులు పి.శ్రీధర్, ఎస్ .సునీత, వి.శిల్ప పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంతో సమస్యలకు సత్వర పరిష్కారం

**- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 207 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని అయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 207 ఫిర్యాదులను స్వీకరించగా అందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 23, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కు 7, పోలీస్ కమిషనర్ కార్యాలయానికి 5, జిల్లా పంచాయితి కార్యాలయానికి 9, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి16, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 19 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 128 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్ పై కలెక్టర్ కు పిర్యాదు చేసిన గ్రామస్తులు

**సూర్యకోనరావుపేట**

కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో వెలసిన అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని కొలనూర్ గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కు పిర్యాదు చేశారు. గ్రామశివారులోని సర్వే నంబర్ 704A, 472E, 671/D, 702/C, 732 సర్వే నంబర్లలో సుమారు 12 ఎకరాల వ్యవసాయ భూమిని రియల్టర్లు వెంచర్‌గా మార్చి ప్లాట్లను అమ్ముతున్నారన్నారు. దీనిపై ఇదివరకే అధికారులకు పిర్యాదు చేశామన్నారు. ఈ వెంచర్ నుండి గ్రామపంచాయతీ కి 1.08 గుంటల భూమి రావాల్సి ఉందన్నారు. అధికారులు విచారణ జరిపి వెంచర్ నిర్వాహకులు నుండి గ్రామపంచాయతీ కి రావలసిన భూమిని ఇప్పించాలని గ్రామస్తులు కోరారు.

## మృతుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత



**సూర్య, వీణవంక**

వీణవంకకు చెందిన గెల్లు అశోక్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వీణవంక కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దాడ యాదగిరి సోమవారం రూ. 2000 విలువ గల బియ్యం, నూనె అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల అయిలయ్య యాదవ్ లు ఉన్నారు.

## దాతృత్వం చాటిన పిఎస్ఆర్ యువసేన యూత్ సభ్యులు



**సూర్య, వీణవంక**

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దుకిరే రాజు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పిఎస్ఆర్ యువసేన యూత్ సభ్యులు మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ యువసేన యూత్ సభ్యులు పింగిళి సంపత్ రెడ్డి, మ్యాక వెంకన్న, గడ్డే శ్రీనివాస్, కాసర్ల వెంకన్న, చిలువెరు రమేష్, మ్యాక ప్రశాంత్, బండారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయునికి ఆర్థిక సాయం అందించిన యుప్ టీవి అధినేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పత్తి కొండల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకొన్న యుప్ టీవీ అధినేత పాడి ఉదయ నందన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వారి అనుచరులచే పత్తి కొండల్ రెడ్డి కి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా 10,000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పిటిసి దసారపు ప్రభాకర్, వీణవంక గ్రామ మాజీ సర్పంచ్ చిన్నాల అయిలయ్య యాదవ్, వీణవంక కో ఆప్షన్ సభ్యులు ఎండి. అబ్దుల్ హమీద్, వెన్నంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్, సమిండ్ల చిట్టి, దసారపు లోకేష్, తాళ్లపెల్లి కుమార్, స్వామి, తోట్ల రాకేష్, చిన్నాల శ్రీకాంత్, కోరే రాకేష్, నాగేందర్, కొమ్ము అఖిల్ తదితరులు పాల్గొన్నారు.